கடிதம் வென்றவா
உண்மை முடிவு பாரபட்சமின்மை தேசிய நாளிதழ்
தலைவர் மற்றும் தலைமை ஆசிரியர்: அனில் குமார்
தெலுங்கானா,ஆந்திரா,கர்நாடகா,தமிழ்நாடு

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ಅಕ್ಷರ ವಿಜೇತ
ನಿಜ ನಿರ್ಭಯ ನಿಷ್ಪಕ್ಷ ಎಡಿಟರ್: ಅನಿಲ್‌ಕುಮಾರ್

సంపుటి: 04 సంచిక: 191 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 20 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-

# 'హైడ్రా' దూకుడు

- అక్రమార్కుల్లో గుబులు
- కట్టుదిట్టమైన భద్రత కూల్చివేతలు
- అసంతృప్తిలో రాజకీయ నేతలు
- స్వాగతిస్తున్న ప్రజలు
- హైడ్రా కమిషనర్‌కు పొలిటకల్ ప్రెషర్



**హైదరాబాద్, ఆగస్టు 19** హైదరాబాద్, నగర చుట్టుపక్కల ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్ కొనసాగుతోంది. హైడ్రా దూకుడుతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి గుండెల్లో గుబులు మొదలైంది. తాజాగా గండిపేట ఏరియాలో అక్రమంగా కట్టిన భవనాలను

మిగతా 2లో















తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 'హైడ్రా' దూకుడు



హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం కూల్చివేసింది. హైడ్రా చర్యలపై నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లాలోని గండిపేట్ సరస్సు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లోని అక్రమ భవనాలను హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం కూల్చివేసింది. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈ కూల్చివేతలు చేపట్టింది. సరస్సును ఆక్రమించి నిర్మించిన అపార్ట్‌మెంట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు కూల్చివేశాయి. ఇటు హైడ్రా చర్యలను, కూల్చివేతలను నగర వాసులు స్వాగతిస్తున్నారు. తమకు తెలిసిన అక్రమ కట్టడాలు, ఆక్రమణల గురించి హైడ్రాకు తెలియజేస్తున్నారు.హైడ్రా అంటే.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ. ఇటీవలే ప్రత్యేక స్వతంత్ర వ్యవస్థగా రేవంత్ సర్కారు దీన్ని ఏర్పాటు చేసింది. జీహెచ్‌ఎంసీ తోపాటు హైదరాబాద్ నగర శివార్లలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లోనూ హైడ్రా ఆపరేషన్ కొనసాగుతోంది. చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకోవడమే హైడ్రా ప్రధాన విధి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైడ్రా ఏర్పాటుపై మొదట్లో విమర్శలు వచ్చినా.. ఆ తర్వాత ప్రజలు స్వాగతిస్తున్నారు.చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడటం అంత ఈజీ కాదు. ఇప్పటికే ఎన్నో భూములు ఆక్రమణలకు గురయ్యాయి. వాటిల్లో కొన్నింటిని గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే.. తాజాగా ఏర్పాటైన హైడ్రాకు ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా రాజకీయ నాయకులు హైడ్రా తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. ఇప్పటికే ఓ ఎమ్మెల్యే బహిరంగంగానే హైడ్రాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిధిలో ఎన్నో కట్టాడాలు రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే జరిగాయి. ఇప్పుడు వాటిని కూల్చివేయడం వీరికి మింగుడు పడటం లేదు.ప్రస్తుతం హైడ్రా కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ వ్యవహరిస్తున్నారు. గతంలో ఈయన వరంగల్ సీపీగా, హైదరాబాద్ వివిధ హోదాల్లో పని చేశారు. ఏవీ రంగనాథ్ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గే ఆఫీసర్ కాదనే పేరుంది. గతంలో వరంగల్ సీపీగా ఉన్నప్పుడు కీలకమైన కేసుల్లో రంగనాథ్ తన మార్క్ చూపించారు. ఇప్పుడు కూడా ఆయనపై ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా పొలిటికల్ ప్రెషర్ ఎక్కువైంది. కానీ.. రంగనాథ్ వాటిని లెక్క చేయకుండా అక్రమార్కుల భరతం పడుతున్నారు. రంగనాథ్ గురించి తెలిసే రేవంత్ రెడ్డి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది

























అక్షర విజేత

# గ్రామాల్లో మొదలైన సర్పంచ్ అభ్యర్థుల సందడి...!

## అధికారమే లక్ష్యంగా కుర్చీ కోసం కుస్తీలు పడుతున్న సర్పంచ్ అభ్యర్థుల ఆశావాహులు.




**అక్షర విజేత,మానకొండూరు:** గ్రామాల్లో అప్పుడే సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులతో పాటు కొత్తగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు సైతం తమ బలబలాలను అంచనా వేసుకుంటూ పావులు కదుపుతున్నారు. మొత్తం ఎన్ని ఓట్లు? అందులో ఎన్ని ఓట్లు పోలయ్యే అవకాశం ఉంది? గతంలో గెలిచిన అభ్యర్థికి వచ్చిన ఓట్లు ఎన్ని? ఓడిన వారికి ఏయే వార్డులో నష్టం జరిగింది? నాటి రాజకీయ పరిస్థితులు ఏమిటి? ప్రస్తుతం మారిన రాజకీయాల పరిణామాల నేపథ్యంలో మనం ఎలా ముందుకు వెళితే బయటపడతామని లెక్కలు వేసుకుంటూ అనుచరులతో దావతులు ఏర్పాటు చేస్తూ బల నిరూపణ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మరోపక్క పార్టీ నేతల, ఎమ్మెల్యే ఆశీర్వాదం కోసం ఆరాటపడుతున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో పంచాయితీ రిజర్వేషన్లపై సర్వత్ర చర్చ జరుగుతుంది. గత పదేళు ్లగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలామంది నాయకులకు సర్పంచ్ కావాలనే కోరిక అందని ద్రాక్ష గానే మిగిలింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆశావాహుల సంఖ్య పదుల సంఖ్యలో ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా స్థానిక సంస్థలు అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కానే లేదు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో స్పష్టత లేదు. బరిలో ఉండే అభ్యర్థులలెవరో తేలనేలేదు. ప్రచారం మొదలుపెట్టనేలేదు. కానీ నియోజకవర్గంలో ఎన్నికల సందడి ఊపందుకున్నది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపో మాపో ఎన్నికలు జరగబోతున్నాయా అనే పరిస్థితులు కనబడుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో నువ్వా..? నేనా..? అని పోటీ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచేలా ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. ప్రజలు సైతం సానుభూతి వ్యక్తం చేస్తూ గెలిపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం విశేషంగా శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, యువజన సంఘాల నాయకులు మద్దతు కూడగడుతూ తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తూ సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తున్నారు. వృద్ధులు, యువకులు, యువజన, కుల సంఘాల సభ్యులను ప్రలోభ పెడుతూ మందు పార్టీలను ఎర వేస్తున్నారు. మద్యం ప్రియులు సైతం అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నిత్యం ముక్క, సుక్కతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆశావాహులు ఇప్పటినుంచే తామంటే తామని బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటా పోటీగా ఆశావాహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామంటూ ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతి కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాలేదు.. రిజర్వేషన్లు కూడా ఖరారు కాలేదు.. కానీ ఇప్పటినుంచి గ్రామాపంచాయితీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

# తాగునీటి దందా !

**అక్షర విజేత, మానకొండూరు:** ఇల్లు, దుకాణాలు, హెూటళ్ళు, కార్యాలయాలు ఇలా ఒకటేమిటి ఏక్కడ చూసిన ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లు దర్శనమిస్తుంటాయి. అసలు ఇవి శుద్ధమైనవేనా? ఈ నీళ్లు స్వచ్ఛమైనవని సేవిస్తుంటాము. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రతి గ్రామంలో రెండు మూడు వాటర్ ప్లాంట్ లు వెలుస్తున్నాయి. నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులకు కెమికల్స్ మిక్సింగ్లో సరైన అవగాహన లేక ఇష్టానుసారంగా కెమికల్స్ వాడడం మూలంగా శుద్ధి లేని నీరు త్రాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం నీటి వ్యాపారమే లక్ష్యంగా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం యంత్రాలతో తక్కువ పెట్టుబడితో గ్రామాల్లో విచ్చలవిడిగా నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా ఒక్కోసారి మామూలుగా రసాయనాలు మిశ్రమం చేసి డబ్బాల్లో నింపుతూ.. జనాలకు సరఫరా చేస్తున్నారు. సరైన పద్ధతిలో శుద్ధి చేయని 20 లీటర్ల నీటిని 10 నుంచి 15 రూపాయలకు, అదే కూల్ వాటర్ అయితే 30 నుంచి 45 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. వాస్తవానికి ప్రమాణాల మేరకు వాటర్ ప్లాంట్ ఉంటేనే నీటి తయారీ కంపెనీగా చలామణి అవ్వడానికి అనుమతి ఉంటుంది. కానీ కొన్ని గ్రామాల్లో అవేమీ లేకుండానే నీటి వ్యాపారం చేస్తున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపిన నీటిని తాగడం వల్ల మూత్రపిండాలకు సంబంధత వ్యాధులు కీళ్ల నొప్పులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వాటర్ ప్లాంట్ యంత్రాల పనితీరును అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతినిత్యం నీటి నమూనాలను సేకరించి అందులో లవణాల మోతాదు, ఫ్లోరైడ్ తదితర వాటిపై పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ గ్రామాల్లో ఎక్కడ అధికారులు పర్యవేక్షణ చేసి అనుమతులు లేని ప్లాంట్లపై తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు. జిల్లాస్థాయి అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి గ్రామాల్లో విచ్చల విడిగా నీటి శు ద్ధి ప్లాంట్లకు పర్మిషన్లు ఇస్తున్నదెవరని, ప్లాంట్లను తనిఖీలు చేసేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లను తనిఖీలు నిర్వ హించి, నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.








## గద్వాల అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ

**పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి**

**అంధ విద్యార్థులకు రాఖీలు,స్వీట్లు పంపిణీ**

**శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్.రంజిత్ కుమార్,ఎస్.తిరుమలేష్**



**అక్షర విజేత గద్వాల:** గద్వాల జిల్లా సోమవారం గద్వాల పట్టణంలో ని అంధుల ఆశ్రమ పాఠశాలలో ఎస్.రంజిత్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాఠశాల అంధ విద్యార్థులకు రాఖీలు,స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థినులు చేతుల మీదుగా రాఖీలు కట్టించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.రంజిత్ కుమార్,ఎస్.తిరుమలేష్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి గొప్ప ప్రతీక రాఖీ పండగ అని అన్నారు.ఈ వేడుకను మీ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా వుందని అన్నారు.ఇకపై మీరందరూ అనాధలు,అంధులు కారని తోడబుట్టిన మా రక్త సంబంధీకులతో సమానమని అన్నారు.మరోసారి మీరందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు అని అన్నారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులను ప్రేమించి రాఖీ పండుగను పాఠశాల విద్యార్థుల మధ్య రాఖీలు స్వీట్లు పంపిణీ చేస్తూ,జరుపుకోవడం ఆనందంగా ఉందని అందుకు పాఠశాల విద్యార్థుల తరపున అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజ్వారం తిరుమలేష్,పాఠశాల ఉపాధ్యాయుడు పాషా,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ కోచింగ్‌కు ఐజవాసి

జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలు



అక్షర విజేత అయిజగద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని గత 23 సంవత్సరాలుగా థైక్వాండో క్లాసు శిక్షణ తీసుకుంటూ వివిధ జిల్లా మరియు రాష్ట్ర జాతీయస్థాయిలో మెడల్ సాధిస్తూ ప్రస్తుతం 3 డాన్ బ్లాక్ బెల్ట్ గా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ నందు శిక్షకుడిగా టైక్వాండో క్రీడను అంటిపెట్టుకొని తన జీవితాన్ని అంకితం చేసి మరీ పిల్లలకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ సుధీర్ కుమార్ ఈనెల 20వ తేదీ నుండి 26 వరకు జార?ండ్ రాంచీలో జరగబోయే ఈ గ్రాండ్ మాస్టర్ కోచింగ్ లో పాల్గొంటారు నాతో పాటు శిక్షణ పొందిన నా మిత్రుడు ఇవాళ ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ కోచింగ్ కు వెళ్లడం చాలా గర్వకారణంగా ఉందని మాస్టర్ షేక్షావలి ఆచారి తన మిత్రుడికి శాలువతో పూలమాలతో సన్మానించడం జరిగింది. అది కూడా రాష్ట్ర మొత్తంలో 8 మంది సెలెక్ట్ అయితే అందులో ఐజ మున్సిపాలిటీలో ఉన్నటువంటి సుధీర్ కుమార్ సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైక్వాండో క్లాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## దేవరకొండ రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభం.




అక్షరవిజేత, దేవరకొండ టౌన్ దేవరకొండలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయం వద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఆర్టీసీ అధికారులు దేవాలయ కమిటీ దాతలు సోమవారం ప్రారంభించారు. ఆర్టీసీ టిఏ 2 వహీద్ మాట్లాడుతూ.. ప్రజల సేవల కోసం ఆర్టీసీ పని చేస్తుందని, దేవాలయం వద్ద బస్సులు నిలపడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డీప్లాల్ జయలక్ష్మి, లీలావతి, శ్రీరాములు, ఆంజనేయులు, శ్రీనివాస్, గోవర్ధన్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో వ్యక్తి మృతి..

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణ శివారులోని ముదిగొండ రోడ్డులో ఆదివారం రాత్రి పిడుగుపాటుతో గొర్రెలకాపరి మృతి చెందాడు. సిఐ నరసింహులు తెలిపిన






# సమస్యల రాజ్యంలో..జయశంకర్ కాలనీ!

కనిపించని డ్రైనేజీలు రోడ్లు

వాన వస్తే రహదారి చిత్తడే

ఇండ్ల ముందు మురుగు నిల్వ

దోమల బెడద రాత్రి జనం జాగారం

నిరంతరంగా వీధిలైట్లు వెలుగులు

దుబారా అవుతున్న విద్యుత్ వినియోగం

పక్కా గృహాలు మంజూరు చేయాలని వినతి

కాలనీ అభివృద్ధికి అధికారులు దృష్టి సారించాలి





అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: లక్ష్మీదేవిపల్లి మండల లోతువాగు పంచాయతీ పరిధిలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. ఈ కాలనీలో సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే రోడ్లు డ్రైనేజీ లేని కారణంగా గిరిజన కుటుంబాలకు ఇబ్బందిగా మారింది. గత పది సంవత్సరాల క్రితం ఈ కుటుంబాలు ఇల్లందు క్రాస్ రోడ్ నుండి సింగరేణి వసతి గృహం ఎదురుగా ఉన్న పోచమ్మ గుడి వరకు నివాసం ఉండేవి. అయితే రోడ్డు వెడల్పులో భాగంగా ఇక్కడ కుటుంబాలను జయశంకర్ కాలనీకి తరలించారు. ఆ సమయంలో అధికారులు అన్ని సదుపాయాలతో కాలనీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం పట్ల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీలు లేకపోవడం వల్ల ఇండ్ల ముందు డ్రైనేజీ నీటితోపాటు వరద నీరు సైతం ఉండడంతో కుటుంబాలు అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జయశంకర్ కాలనీకి మట్టితో ఉన్న రహదారంతా బురద మయంగా మారడంతో ప్రజలు నడవడానికి నరకం కనిపించేదని ఆ కాలనీ పెద్దలు వాపోయారు. ఇక్కడ సమస్యలపై ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కూనంనేని దృష్టికి తీసుకుపోవడంతో పాటు ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కూడా వినతిపత్రాలు అందించిన ఫలితం లేదని గ్రామస్తులు తెలిపారు. తమ కాలనీకి పక్కా గృహాలు మంజూరు చేసి అన్ని సవలతులు కల్పించాలని జయశంకర్ కాలనీ కుటుంబాలు వేడుకుంటున్నాయి.

**24 గంటలు వీధిలైట్ల వెలుగులు...**

జయశంకర్ కాలనీలో ఉన్న వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు లేని కారణంగా 24 గంటలు వీధిలైట్లు వెలుగుతానే ఉంటాయని పలువురు పేర్కొనడం జరిగింది. వీధిలైట్లకు స్విచ్ బోర్డు లేని కారణంగా ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా విద్యుత్తు దుబారా కూడా జరుగుతుంది. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. 24 గంటల వీధిలైట్ల వెలుగుల సమస్యకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు విద్యుత్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**నిధులు ఇవ్వలేదు.. అధికారులు స్పందించలేదు: మాజీ ఎంపిటిసి శిరీష..**

లోతు వాగు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జయశంకర్ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించలేదు. రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కొరకు నిధుల కోసం కొట్లాడిన ఫలితం లేదు. తమ పదవి కాలంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చుట తప్ప సమస్యలు మాత్రం సక్రమంగా పరిష్కారం కాలేదు.











తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# నరకానికి నిలయం.. బైపాస్ రోడ్డు!





## గుంటలతో వాహనదారుల ఇబ్బందులు

## అధికారుల తీరుపై అసహనం

## మండిపడుతున్న శేషగిరి నగర్ వాసులు

## తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో ఉన్న హేమచంద్ర పురానికి వెళ్లే బైపాస్ రోడ్డు అద్వానంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గత కొన్ని నెలలుగా ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో పాటుగా అధికారుల తీరును నిరసిస్తూ ఇటీవల శేషగిరినగర్ గ్రామ పంచాయతీ ప్రజలు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. హేమచంద్రపురం బైపాస్ రోడ్డుపై అధిక లోడుతో బొగ్గు లారీలు ప్రతిరోజు రాకపోకలు సాగించడం వల్ల రోడ్డు మొత్తం కృంగిపోయి కంకర సైతం పైకి తేలడంతో పెద్దపెద్ద గుంటలు ఏర్పడడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు కూడా రోడ్డంతా అద్వానంగా మారింది. గత ఐదు సంవత్సరాలుగా బైపాస్ రోడ్డు దుస్థితికి గురించి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎలాంటి పట్టింపులేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో గుంటలు ఏర్పడడం వల్ల రాత్రి సమయంలో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని పలువురు "అక్షర విజేతలి రిపోర్టర్ కు వివరించారు. భారీ వాహనాలు పోయినప్పుడు దుమ్ము ధూళి దారి పక్కన ఉన్న ఇండ్లపై పడడంతో పాటు జనం మీద సైతం వేద జల్లడంతో ఎలర్జీ వ్యాధులకు గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. హేమచంద్రపురం బైపాస్ రోడ్డు సమస్య పరిష్కరించే వరకు దశలవారీగా పోరాటాలు సాగిస్తామని శేషగిరి నగర్ వాసులు హెచ్చరించడం గమనార్హం.

బైపాస్ రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి...

పెద్ద పెద్ద బొగ్గు లారీలు నడిచే హేమచంద్రపురం బైపాస్ రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. లైటింగ్ వల్ల వెలుతురు ఉండడంతో పాటు కాలనీ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ లైటింగ్ తో పాటుగా ప్రజలకు అవసరమయ్యే కనీస సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఇటు ప్రభుత్వ అధికారులకు అటు సింగరేణి అధికారులపై ఉందని గ్రామస్తులు వేడుకుంటున్నారు.





### కలకత్తాలో వైద్య కళాశాల విద్యార్థిని హత్యపై

# సమగ్ర విచారణ జరపాలి

**.సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి,**
**నిందితులను కఠినంగా శిక్షించాలి,**
**వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్ లు డిమాండ్ చేశారు**

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** కలకత్తా రాష్ట్రంలో ట్రైనీ వైద్య విద్యార్థినీపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి చే సమగ్ర విచారణ జరిపి,దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ లు కేంద్ర ప్రభుత్వాన్ని,పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారుసోమవారం తొర్రూరు మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యం లో కలకత్తా లోనీ ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య




విద్యార్థీ నీపై జరిగిన హత్యచారాన్ని నిరసిస్తూ, గాంధీ సెంటర్లో నిరసన వ్యక్తం చేయటం జరిగింది. అనంతరం వామపక్ష పార్టీల నాయకులు విశ్వేశ్వరరావు, అశోక్ లు మాట్లాడుతూ, 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు నేటికి విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీకార్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, సిపిఎం పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, నాయకులు గణపురం లక్ష్మణ్ పరశురాం ,ముద్రబోయిన వెంకన్న, బొల్లు వెంకన్న, కుమార్, శ్రీశైలం, కందులయాకయ్య, మహేష్, కొమరెల్లి, రాములు, వెంకన్న, రవి, భాస్కర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..




# వీరభద్రేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం

### జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గట్టు:**గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టకు మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరై,ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం,దేవాలయ కమిటీ సభ్యులు బాసు హనుమంతు నాయుడు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బస్వరాజు గౌడ్,మాజీ సర్పంచ్ వీరేష్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్,అంగడి బస్వరాజు,ఎస్ రాము,రాజు నాయుడు,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు బొజ్జయ్య,తిమ్మప్ప,గట్టు సాయి కుమార్,రామన్ గౌడ్,జామన్న,తుమ్మలపల్లి మద్దిలేటి,నరసప్ప, డిఅర్.రాజు, గురుపద నాయుడు,మేకల తిమ్మప్ప,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు..

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన పద్మశాలి సంఘం నేతలు

**అక్షరవిజేత,రఘునాథపల్లి :**జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్




ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టడంతో సోమవారం సిఐ కార్యాలయంలో రఘునాథపల్లి మండల పద్మశాలి సంఘం ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం సిఐ మాట్లాడుతూ జనగామ రూరల్ పరిధిలోని రఘునాథపల్లి లింగాల గణపురం. చిల్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఏ సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తెలియజేయవచ్చని ఆయన కోరారు ప్రజలు ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షణకు పంచాయతీలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు స్నేహభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్.. జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పద్మశాలి సంఘం నేత రాపోలు రామ్మూర్తి నేత,కొమ్ముల మాజీ సర్పంచ్ వల్ల అశోక్ నేత,సోషల్ మీడియా జనగామ జిల్లా నాయకులు రాపోలు పృథ్వి నేత తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ రూరల్ నూతన సీఐగా శ్రీనివాసరావు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ రూరల్ సీఐగా శ్రీనివాసరావు సోమవారం పదవీ బాధ్యతల స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ లో పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది నూతన సీఐకి పూలమాలలు అందజేసి స్వాగతం పలికారు. సీఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ సిబ్బంది ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## ఆగస్టు 21న మాలల భారత్ బంద్ విజయవంతం చేయాలి

**జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**సుప్రీం తీర్పును ఉపసంహరించుకోవాలి**

**వ్యాపార విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలి**



**అక్షరవిజేత,మునుగోడు** : వ్యాపార ,విద్యాసంస్థలు స్వచ్ఛందంగా 21 న బంద్ పాటించాలని మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు కోరారు.సోమవారం రోజు మునుగోడు మండల కేంద్రములో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివ రాజు అధ్యక్షతన మాలమహానాడు సమావేశం నిర్వహించారు.గోలి సైదులు పాల్గొని మాట్లాడారు..ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యములో ఆగస్టు 21 న భారత్ బంద్ పిలుపు నివ్వడం జరిగిందన్నారు..ఉమ్మడి నల్లగొండ జిల్లా మాలలు పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు,ర్యాలీలు చేపట్టాలని పిలుపునిచ్చారు.,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బంద్ పాటించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మేదావులు ,విద్యార్థులు,యువకులు అంబేద్కర్ వారసులు కథం తొక్కి తమ గళం విప్పాలని సూచించారు. రాష్ట కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివరాజు,మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి, నాయకులు ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ మండలం వంకులం గ్రామ పంచాయతీ పెద్దవాగు మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లి చెట్టును బలంగా ఢీకొంది. గమనించిన



స్థానికులు వారిని రక్షించి బయటికి తీశారు. స్థానికులు మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి అన్నారు. కారు ముందు భాగం నుజ్జు నుజ్జుయిందని పేర్కొన్నారు. 108 అంబులెన్సకు సమాచారం అందించినట్లు వారు వివరించారు.

# పొగ పట్టిన మధిర మున్సిపాలిటీ

**పేరు గొప్ప ఊరు దిబ్బగా తయారైన వైనం**

**పొగ చాటున ప్రమాదకర ప్రయాణం**

**మొద్దు నిద్ర వీడని మున్సిపాలిటీ పెద్దలు**

**జన సంచారానికి దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్**



**అక్షరవిజేత,మధిర** :మధిర మున్సిపాలిటీ యంత్రాంగం మొద్దు నిద్ర వేడకపోవడంతో ప్రమాదకర పొగ మంచు చాటున ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది మధిర పట్టణం నుండి రాయపట్నం వైపుకు వెళ్లే బ్రిడ్జి వద్ద ఎప్పటినుండో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి అక్కడ నిత్యం చెత్తాచెదారాన్ని మున్సిపాలిటీ అధికారులు నిప్పు పెట్టి కాలుస్తున్నారు దీంతో అక్కడ నిత్యం చెత్తాచెదారం కాలుతూ భయంకరమైన రీతిలో పొగలు వెదజల్లుతున్నాయి ఆ పొగమాటన నిత్యం వేలాదిమంది వాహనదారులు ఊపిరి పీల్చలేక ఎదురుగా



వస్తున్న వాహనాలు కనిపించక బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఒకటికి పది సార్లు సంవత్సరాల తరబడి ఈ విషయాన్ని మున్సిపాలిటీ పెద్దలు దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్లు అక్కడ యంత్రాంగం ఆ విషయం గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు ప్రజల ప్రాణాల అరచేతిలో పెట్టుకొని వేడుకుంటున్న కనీసం స్పందించని సిగ్గుమాలిన మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధుల తీరుని ఏ విధంగా వర్ణించాలో అర్థం కాక జనం చేదరించుకుంటున్నారు మనిషికో మాట గొడ్డుకో దెబ్బ అన్నట్లు చేస్తేనే ఈ అధికారుల తీరు మారుతుందా అని ప్రజలు విమర్శిస్తున్నారు దశాబ్దాల కాలంగా జనం అక్కడ మురుగువాసన రహదారిలో చెత్తాచెదారం నిత్యం ఊపిరి ఆడకుండా దారి కనపడకుండా విపరీతంగా వెదజల్లుతున్న పొగ వంటి సమస్యలతో అనేక అగచాట్లు పడుతున్న పట్టించుకోని ఈ పెద్దలు మున్సిపాలిటీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి ఆస్తులు పెంచుకుంటున్నారు తప్ప ప్రజల అవస్థలు తీర్చడం లేదని జనం బహిరంగంగానే విమర్శిస్తున్నారు ఆనాడు ఎన్నికల్లో గెలిచేందుకు ఒకటికి పది సార్లు ఓటర్ల కాళ్లు పట్టుకోవడానికి కూడా సిగ్గుపడకుండా తిరిగిన ఆ ప్రబుద్ధులు ఈనాడు అధికారం చేతికందగానే ప్రజలు వందసార్లు మొత్తుకున్న పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది వీళ్ళ తీరు చూసి రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని ఈసారి ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చే ఎదవలకు అదే ఓటుతో తగిన గుణపాఠం చెప్తామని ఎవరికి వారే ప్రజలు గట్టి తీర్మానాలు చేసుకుంటున్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి త్వరితగతిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని లేకపోతే రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# రైతు రుణమాఫీలో ప్రభుత్వ ఉద్యోగులను పక్కకు పెట్టడం సరికాదు

**పట్టాపాస్ బుక్ ఉన్న అందరికీ రుణమాఫీ చేయాలి**

**ఇచ్చిన హామీని సంపూర్ణంగా పూర్తి చేయాలి**

**ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హీరాలాల్**

**అక్షరవిజేత,పాపన్నపేట**రుణమాఫీలో ప్రభుత్వ ఉద్యోగులను పక్కకు పెట్టడం సరికాదని, పట్టాపాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హీరాలాల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టాపాస్ బుక్ ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రుణాలు తీసుకొని వారు వెంటనే బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకోవాలని సూచించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో ప్రభుత్వ ఉద్యోగులకు రుణమాఫీ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు రుణాలు తీసుకోమంటేనే చాలా మంది తీసుకున్నారన్నారు. నేటి కాలంలో ఉద్యోగం చేసుకుంటే పొట్ట బట్టతోపాటు పిల్లల చదువులకే జీతాలు సరిపోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చాలామంది ఉపాధ్యాయులు గృహ నిర్మాణాల కోసం తీసుకున్న లోన్లు కట్టలేక సతమతమవుతున్నారని ఆయన వెల్లడించారు. ఇటీవల కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు మర్చి పోవద్దన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద భూస్వాములు ఏమి కారని,ఏ ఉద్యోగి కూడా రెండు మూడు ఎకరాల కన్నా ఎక్కువ లేదని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు రుణమాఫీ చేయకుంటే ప్రభుత్వంపై వ్యతిరేక భావం ఏర్పడే అవకాశం ఉందని, వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రుణమాఫీ చేయాలని హీరాలాల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.







# ఖమ్మం మెట్టు... సామాజికంగా,రాజకీయంగా తనదంటూ ఒక ప్రత్యేకతను కలిగినది మా ఖమ్మం నగరం






**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ఆ రోజుల్లో పెళ్ళి అనగానే గుర్తుకొచ్చేవి.. గాంధీచౌక్ దగ్గర్లోని శిరం వారి సత్రం..కొత్తబజార్(ప్రస్తుతం పొట్టి శ్రీరాములు.రోడ్డు) లోని అర్వపల్లి వారి సత్రం...కాలవొడ్డు ఆంజనేయ స్వామిగుడి, జూపూడి వారి సత్రం, వర్తకసంఘం...చక్కగా కింద కూర్చోపెట్టి విస్తరాకుల్లో పెళ్లి భోజనాలుండేవి...ఈ బజార్లో పులిహోర ఎవరికి...ఇక్కడ లడ్డూ ఎవరికీ అంటూ..వడ్డన చేసేవారి హడావుడి చెప్పనక్కర్లేదు...

ఇక చదువు విషయానికొస్తే, విశాలమైన ఆటస్థలం, చక్కటి ఉపాధ్యాయులు కల స్కూళ్ళు వుండేవి...గుట్టలబజార్ లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పక్కనే ఉన్న మాంట్ ఫోర్ట్ హైస్కూల్...రాధాకృష్ణమూర్తి గారి హాస్పిటల్ దగ్గరి రామకృష్ణ విద్యాలయం,అక్కడే వున్న ఆంధ్రా గర్ల్స్ హైస్కూల్... రిక్కాబజార్ స్కూల్, నయాబజార్ స్కూల్, రాజేంద్రనగర్ స్కూల్, కె.వి.ఎం.స్కూల్...ఇలా ఎన్నో...




డిగ్రీ చదవడానికి సైకిళ్లు వేసుకుని యూనివర్సిటీ కి పోతున్న ఫీల్ తో శీ లం సిద్ధారెడ్డి కాలేజ్ శ్రీరామ భక్త గంటెల నారాయణరావు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కి పోవడం,

ఇక సినిమాల విషయానికొస్తే... నాలుగు పాత టాకీసులు, రైల్వేస్టేషన్ దగ్గర, నవాబ్ టాకీస్, తర్వాత శ్రీనివాస మహల్ గా పేరు మార్చుకొని..ఇప్పుడు శ్రీనివాస్ థియేటర్ అయ్యింది... డాబాల బజార్లోని వెంకటలక్ష్మి టాకీస్, రామాలయం దగ్గరి ప్రభాత్ టాకీస్...అంబే టాకీస్

హిందీ సినిమాలు

హైద్రాబాద్ , బాంబే తో పాటే ఖమ్మం అంబే టాకీస్ లో రిలీజ్ అయ్యేయి...వానాకాలం వస్తే అంబే టాకీస్ లో నీళ్లు వూరేవి.. బక్కెట్లతో తోడి పారబోసేవారు...చక్కగా వుండే సుందర్ డీలక్స్, రాఘవ టాకీస్, చాలా శుభ్రంగా వుండే వినోద డీలక్స్...ఆ తర్వాతి కాలంలో వచ్చిన నర్తకి, కిన్నెరసాని భలే వుండేవి... నరసింహస్వామి గుడి దగ్గర రేవతి టాకీస్, వెంకటేశ్వర టాకీస్, పాకబండ బజార్లోని అన్నపూర్ణ థియేటర్ (ప్రస్తుతం ఆదిత్య), జూబ్లీక్లబ్ దగ్గర సత్యం థియేటర్ (ఇప్పుడు సాయిరాం) వుండేవి.. ఆ తర్వాత వచ్చినది, వైరా రోడ్డులోని తిరుమల థియేటర్...

కిరాణాసరుకులు కొనాలంటే గుర్తుకు వచ్చేవి, గుట్టలబజార్ లోని గుంటుపల్లి రాములు గారి కొట్టు,పెద్దగేటు దగ్గర దోసపాటి కాంతయ్య కొట్టు, స్టేషన్ రోడ్డు లో ఎఫ్ ఎం మూసా కొట్టు వుండేవి...

చక్కటి ఇరానీ చాయ్, పుదీనా సమోసా, తందూరి రోటీ అనగానే మయూరి సెంటర్ లోని కాప్రి హొటల్ గుర్తొచ్చేది...

చక్కటి రవ్వదోశ, మసాలాదోశ, మైసూర్ బోండా కావాలంటే గాంధీచౌక్ లోని మైసూర్ కేఫ్, స్టేషన్ దగ్గరి ఆనందభవన్ కి వెళ్లాల్సిందే...

అర్ధరాత్రైనా చాయ్ దొరికే చోటు స్టేషన్ దగ్గరి మియాభాయ్ చాయ్ కొట్టు

వేడివేడిచిన్నపునుగులు, నంచుకోవడానికి ఆహా అనిపించే ఉల్లిపాయ పచ్చడికై రావిచెట్టు దగ్గరలోని షావుకారు బండి దగ్గరికి వెళ్లడమే...వేడి వేడి మిరపకాయ బజ్జి, చిట్టిగారె, కట్ మిర్చిలకు మా ఐలయ్య బండి మారు పేరు...వేడి వేడి పెద్ద ఇడ్లీలు కావాలంటే అయ్యగారి హొటల్ కెళ్లడమే...

ఫోటోలు తీయించుకోవాలంటే పెద్ద గేట్ పక్కనే వున్న మా రాఘవరావు గారి, శ్రీనివాస స్టూడియో కి వెళ్లడమే.. స్టేషన్ రోడ్డులో మెట్రో స్టూడియో వుండేది.

పుస్తకాలు కొనాలంటే, పెద్ద గేటు పక్కనే వున్న శ్రీనివాస సెకండ్ హ్యాండ్ బుక్స్ కి వెళ్ళేవాళ్ళం..కమాన్ బజార్లోని కారుమూరి వీరనాగు అండ్ సన్స్, ఇప్పటికీ ఉన్న పసుమర్తి రంగారావు గారి కొట్టు, గాంధీచౌక్ లోని రఘు బుక్ డిపో, పాత కూరగాయల మార్కెట్ లో రఘు బుక్ డిపో...వుండేవి..

సోడా తాగాలనిపిస్తే మా సోడాల అప్పారావుగారు రావాల్సిందే...లేదా భయ్యా కొట్టు కి వెళ్లి తాగేవాళ్ళం...

స్వీట్ తినాలనిపిస్తే గాంధీచౌక్ అప్పారావు కొట్టు, మోహన్ స్వీట్స్ ఉండేవి...మిగతావన్నీ తోపుడు బళ్లే.. జపాన్ పెన్నులు, ఇంపోర్టెడ్ టేప్ రికార్డర్ కావాలంటే గాంధీచౌక్ మూలమీది పసుమర్తి బాబు గారి కొట్టుకు వెళ్లాల్సిందే... ఇలా ఎన్నో మధురానుస్మృతులను, ప్రత్యేకతను కలిగివున్న మాఖమ్మం నగరం.



## రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపిన ( బిఆర్ఎస్ ) నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** రాఖీ పౌర్ణమి పర్వదినంసందర్భంగా నగరంలోని బి ఆర్ఎస్ పార్టీ ప్రముఖులకు బి ఆర్ఎస్ పార్టీ నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా రాఖి కట్టి శు భాకాంక్షలు తెలిపారు

బి ఆర్ఎస్ పార్టీ నగర కమిటీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మరియు మాజీ సు డా చైర్మన్ బచ్చు విజయకుమార్ సోదరులకు షేక్ షకీనా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నగా అండగా నిలుస్తాం

**ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి**

**మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ లకు రాఖి కట్టిన ఆడపడుచు**



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** ఆడపిల్లకు అన్నగా సమాజంలో ఒక అన్నగా అండగా నిలుస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని నందిగామ మండలం చేగూరు మాజీ సర్పంచ్ సంతోష విట్టల్ చేత రాఖీ కట్టించుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ లు రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల శ్రేయస్సు, భద్రత కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు..






అక్షర విజేత

# మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

మండల నాయకులు జూపల్లి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న అభివృద్ధి ప్రదాత పొంగులేటి

అక్షర విజేత అశ్వారావుపేట ఆర్సి రిపోర్టర్ కూన చిన్నారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండల నాయకులు జూపల్లి రమేష్. మాట్లాడుతూ, నియోజకవర్గంలో. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం.సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ నెల 20 తేదీన మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలం నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో. నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా నియోజకవర్గ మండలస్థాయి అధికారులతో. సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఅభిమానులు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని.ఆయన కోరారు.

# గణేష్ పల్లి గ్రామాన్ని సందర్శించిన మర్కుక్ ఎస్సై ఓ.దామోదర్

అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామాన్ని సందర్శించిన మర్కుక్ సబ్ ఇన్స్పెక్టర్ ఓ.దామోదర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ పల్లి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ప్రజలకు తెలిపారు.అదేవిధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు,పేకాట గురించి తెలిసినచో స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపవలసిందిగా చెప్పారు.బీహార్ మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డులను సేకరించి పోలీస్ స్టేషన్లో సమర్పించాల్సిందిగా తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు ఓటిపి,ఇతర సమాచారం తెలుపకూడదని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినటువంటి రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రైతులకు అపరిచితులు వ్యవసాయ అధికారులం అని ఫోన్ చేసి ఓటీపీలు చెప్పాలని కోరడం జరుగుతుంది.దానిద్వారా ప్రజలు మోసపోయే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు వాటిని నమ్మకూడదని, సంబంధిత అధికారిని సంప్రదించిన తర్వాత ఓటీపీలు చెప్పాలని ఎస్సై దామోదర్ అవగాహన కల్పించారు.




# రుణమాఫీ పొందిన 59 రైతులకు నూతన రుణాలు అందజేసిన సొసైటీ చైర్మన్

అక్షర విజేత ఎర్రుపాలెం:మండల కేంద్రమైన ఎర్రుపాలెం డి సి సి బి బ్యాంకులో రాజుపాలెం సొసైటీ పరిధిలోని క్రితం రుణమాఫీ పొందిన 59 మంది రైతులకు నూతన రుణాలు మంజూరు అయినట్లు సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి తెలిపారు.సోమవారం నూతన రుణగ్రస్తులైన 59 మంది రైతులకు35 లక్షల 4487 రూపాయల నగదును బ్యాంక్ మేనేజర్ దివ్య,రైతుల సమక్షంలో సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి మరల త్వరితగతిన నూతన రుణాలను పునరుద్ధరించటం హర్షనీయమన్నారు. ప్రస్తుత మాగాణి సీజన్లో ఆర్థికంగా ఈ రుణాలు రైతుకు ఎంతో ఉపయోగ కరమన్నారు. రైతుకు భరోసానిచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొగ్గుల శివారెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ కుంపటి శ్రీనివాసరావు,వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,పద్మ,రాజుపాలెం సొసైటీ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఆగస్టు 21న మాలల భారత్ బందును విజయవంతం చేయాలి

సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ చొప్పదండిలో

అందరూ బందు పాటించాలి

వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి మండల బాధ్యుడు,

మండల మాలమహానాడు అధ్యక్షుడుకుననమల్ల చంద్రయ్య



అక్షర విజేత,చొప్పదండి:సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఆగస్టు 21న జరిగే భారత్ బంద్ ను చొప్పదండి మండల కేంద్రంలో అందరూ బంధు పాటించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల బాధ్యుడు మండల మాల మహానాడు అధ్యక్షుడు కుననమల్ల చంద్రయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పు పై మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ, అగస్టు 1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సు ప్రీంకోర్టు 7 గురి దర్మాసనం,6:1, ఇచ్చిన తీర్పును నిరసిస్తూ,కోర్టు నిర్ణయాలల్లో రాజకీయ జోక్యంను, వ్యతిరేఖిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు అగస్టు 21 జరిగే బంద్ కు.చొప్పదండి పట్టణ కేంద్రం లో ని వ్యాపార,వాణిజ్య రంగాలు,విద్యాసంస్థలు, ప్రైవేటు , ఆర్టీసి యాజమాన్యంలు సహకరించాలని కోరారు. రాజ్యాంగ సవరణ జరగకుండా. వర్గీకరణ ఎలా సాద్యం అని ప్రశ్నించారు, దళితుల్ని రాజ్యాదికారం నుండి దూరం చేసే ఈ కుట్రలను తిప్పికొట్టాలని అంబేద్కర్ వాదులను కోరారు. మండలం లోని అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా బందు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యశోద రాజయ్య,ఉపాధ్యక్షులు,పురుషోత్తం కనకయ్య,కళ్లెం రాజు, శ్రీనివాస్,యూత్ చింతల వినయ్,కాయిత , మొగురం అజయ్,అనంతుల శేఖర్, కునమల్ల డెవరాజ్, పాల్గొన్నారు.

# రాఖీ పండుగ అక్క తమ్ముళ్ల అన్నాచెల్లెళ్ల ప్రేమకు చిహ్నం

నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

తెలియజేసిన ఎమ్మెల్యే జారే



అక్షర విజేత అశ్వారావుపేట ఆర్ సి రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి. ఈ రాఖీ పండుగ మన మణికట్టును ప్రేమానుబంధాల భావాల దారాలతో అలంకరిస్తూ అన్నచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ప్రేమకు సంబంధించిన రాఖీ పౌర్ణమిఅని శుభాకాంక్షలు తెలియజేశారు. అందరం బాగుండాలి అందులో మీరు మీ కుటుంబసభ్యులు మరీ బాగుండాలి అని అన్నారు ఈ రోజుల్లో మనిషికి సాటి మనిషిని చూడగానే మొదట కలిగేది అసూయ అవసరం అవకాశం అనుమానం ఆకర్షణ ఆ తర్వాతే మానవత్వం అభిమానం కలుగుతుంది.కాలం పెట్టే ప్రతిపరీక్షకు నువ్వు చెప్పాల్సిన సమాధానం సహనం సహనం నుంచి సాధించాల్సింది విజయం సంస్కారం అనేది పుట్టుకతోరాదు తల్లిదండ్రుల పెంపకం గురువుల బోధన సమాజ తీరు బట్టి మనిషికి సంస్కారం అలవడుతుంది అది అందరం గుర్తుంచుకోవాలని అన్నారు,నువ్వు నిర్లక్ష్యం చేసినప్పుడు కాదు నిన్ను నిర్లక్ష్యం చేసినప్పుడు తెలుసుకుంటావు, మనసుల విలువ, మరీ మంచితనం నిన్ను ఎప్పుడో ఒకప్పుడు ముంచుతుంది.నటించకు మిత్రమా జీవించు చాలు మనసారాఏ వ్యక్తి కూడా తాను తీసుకున్న దానికి గౌరవింపబడడు తాను ఇచ్చిన దానికి మాత్రమే అతనికి.ఆ గౌరవం.లభిస్తుంది తనకు ఇష్టమైన పనిని గొప్ప మూరు?డు కూడా పూర్తి చేయగలడు కానీ బుద్ధిమంతుడు మాత్రం తాను చేస్తున్న ప్రతి పనిని తనకి ఇష్టమైనపనిగా మార్చుకుంటారు. చాలా వరకు జీవితంలో ఎప్పుడూ కూడా అయ్యో అని అనుకునే రోజులే తప్ప ఆహా అనుకునే రోజులు రావడం చాలా అరుదుఅని. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.నియోజకవర్గ వ్యాప్తంగా.ప్రజలకు పార్టీ అభిమానులకు మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,







తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

# ఆటోవాలా మట్కా కింగ్

## మట్కా మాము దగ్గర ఓనమాలు నేర్చుకుని

## కోట్లకు పడగ లేత్తిన వైనం

## పోలీస్ స్టేషన్లో పైరవీలు చేస్తున్నగోలి

## చోద్యం చూస్తున్న పోలీసులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మట్కా జోరుగా సాగుతుంది. ఒకప్పుడు అంతా మట్కా చీటిలతో మట్కా చార్టులతో జరిగిన మట్కా ఇప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకుని ఆన్ లైన్ లో సాగుతుంది. పోలిస్ లకు చిక్కకుండా రూపాయి చేతులు మారకుండా ఆన్లైన్ ఎలాక్ట్రానిక్ చెల్లింపులతో మట్కా అంత కోత్త పుంతలు తోక్కుతుంది. దానిని ఇందూర్ జిల్లా కేంద్రంలో మట్కాను ఒకప్పటి ఆటోవాల శాసిస్తున్నారు. నగరంలోని శాంతి నగర్ కు చెందిన ఆటోవాల ఒకప్పటి మట్కా కింగ్ మట్కా మాము వద్ద ఓనమాలు దిద్దుకుని ఇప్పుడు తనే సోంత నెట్ వర్క్ తో మట్కాను శాసిస్తున్నాడు. మట్కా కింగ్ ఉన్న ఆటో వాలా దందాలో ఇతరులను నమ్మకోకుండా తన సోంత తమ్ముళ్లను రంగంలోకి దించి దందాను నడుపుతున్నారు. తన దందాను పోలిస్ లు పట్టుకోకుండా మట్కాకింగ్ తన చిన్న మామా' గోళి' తో వ్యవహారంను నడుపుతున్నాడు. స్ధానిక పోలిస్ స్టేషన్ కు ప్రతి నెల మామూళ్లను ఇవ్వడం అ పోలిస్ స్టేషన్ లో పైరవిలు అన్ని గోళి చూసుకోవడం పనిగా పెట్టుకున్నట్టు తెలిసింది. అప్పుడప్పుడు పోలిస్ స్టేషన్ ల డ్రైవర్ విధులకు రాకపోతే గోళినే బోలేరో నడుపడం వరకు అతడు సంబందాలను పెంచుకున్నాడు. దానితో ఇప్పుడు మట్కా నెట్ వర్క్ నగర నలుమూలల విస్ధరించింది. ఒకప్పుడు ఆటోను అద్దేకు నడిపితే గానే ఇళ్లు గడవని ఆటోవాల ఇప్పుడు నగరం నలుదిక్కుల ఇండ్లను , ఒకప్పుడు తాను నడిపిన మూడు టైర్ల ఆటో స్ధానంలో ఇన్నోవా కారు కోనుగోలు చేసే స్ధాయికి ఎదిగాడు అంటే అతిశయోక్తి కాదు. స్ధానిక పోలిస్ ల అండతో ఒకప్పుడు పెదవాడు ఐన మట్కామన్ను ఇప్పుడు కోటిశ్వరుడుగా మారిపోయాడు. ప్రస్తుతం ఎవ్వరికి అనుమానం రాకుండా సెంట్రింగ్ సామాగ్రీ అద్ధెకు ఇచ్చే దందా సాగిస్తు మట్కా దందాను నడుపుతు రెండు చేతుల సంపాధిస్తున్నాడు. ఎకంగా దేశ విదేశాల పర్యటనలు చేయడం చూసి అతని ఇంటి ఇరుగు పోరుగు వారే అశ్యర్య పోతున్నారు.మహరాష్ట్రలో పుట్టిన మట్కా పోరుగున ఉన్న నిజామాబాద్ జిల్లాలో దశాబ్ధల క్రితం అడుగుపెట్టింది. ఒకనాడు చార్టుల రూపంలో బొంబాయి కేంద్రంగా మట్కా చీటిలు నేడు ఆన్

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| सोम | 2 | 688<br>26 | 6 | 880<br>62 | 8 | 189<br>89 | 9 | 126<br>98 |
| मंगल | 0 | 488<br>04 | 4 | 400<br>40 | 7 | 557<br>78 | 8 | 468<br>87 |
| बुध | 6 | 600<br>67 | 7 | 250<br>76 | 8 | 800<br>89 | 9 | 199<br>98 |
| गुरु | 3 | 788<br>35 | 5 | 140<br>53 | 7 | 566<br>78 | 8 | 800<br>87 |
| शुक्र | 1 | 588<br>17 | 7 | 269<br>71 | 8 | 125<br>89 | 9 | 388<br>98 |
| शनि | 1 | 560<br>16 | 6 | 123<br>61 | 7 | 160<br>79 | 9 | 469<br>97 |

లైన్ గేమ్ గా మారింది. గూగుల్ ప్లే స్టోర్ లో మట్కా డౌన్ లోడ్ చేసుకునే జోరుగా అడేస్తున్నారు అందరూ. మట్కా బుకిలు, బీటర్లు నేడు అదే ముంబాయి కేంద్రంగా పోరుగున ఉన్న ధర్మబాద్, నిజామాబాద్ అడ్డగా మట్కాను నిర్వహిస్తున్నారు నిర్వహకులు. పేద నుంచి మొదలు కోని ధనికుల వరకు, విద్యార్ధులు మొదలుకుని ముసలి వరకు వారి జీవితాలను బుగ్గిచేస్తుందని ప్రభుత్వాలు మట్కాను నిషేదించాయి. ఇప్పటి వరకు వందల మంది బుకీలను అరెస్టు చేయ్యడం, బీటర్ లను పట్టుకోవడం జరిగింది. కాని దానిని నిర్మూలన సాధ్యం కాలేదు. మట్కా పేకాట లాగా కాకుండా వందలమంది ఎక్కడి వారైనా ఎక్కడైనా ఆడే జూధం కావడంతో దానిని ఇప్పటి వరకు శాశ్వతంగా నిషేధించినప్పటికి ఫిడి యాక్టు కేసులను నమోదు చేసినప్పటికి ఇది ఒక మహమ్మారిలాగా ఇంకా సజీవంగానే ఉంది. మట్కాలేని ప్రాంతం ఉమ్మడి జిల్లాలో లేదంటే అతిశయోక్తి కాదు. మట్కా నేడు ప్రతి ఒక్కరి స్మార్ట్ పోన్ లో జోరుగా సాగుతుంది. పాత చార్టులలో ఉన్న కళ్యాణ్ డే, కళ్యాణ్ నైట్, ముంబాయి డే, ముంబాయి నైట్, మీలన్ డే, మీలన్ నైట్, శ్రీదేవి , టైం బజార్, రాజదాని పేర్లతోనే చార్టుల మాధిరిగా ఆన్ లైన్ లో అడేస్తున్నారు. ప్రతి ఏరియాలో మట్కా బీటర్ కు ఆన్లైన్ లో చూసుకుని ఓపెన్, క్లోజ్ అనే నంబర్ లను చెప్పుకుని డబ్బులు ఇస్తుంటారు. ఓపేన్ లో రూ.10 కి నంబర్ వస్తే రూ.90 చెల్లిస్తారు. అదే క్లోజ్ అంటే రూ.10 పందే కాసిన వారికి రూ.900 చెల్లిస్తారు. అసలు ముంబాయి కేంద్రంగా ధర్మబాద్ అడ్డాగా జరిగే ఈ దందాలో ఓపెన్ ఆటలో రూ.10 కమీషన్ తీసుకుంటే, క్లోజ్ లో రూ.100 కమీషన్ రూపంలో తీసుకుంటారు. ఒకప్పుడు చార్టుల విషయంలో ఎవిధంగా రహస్యంగా ఆటను అడేవారు ఇప్పుడు అదే తరహాలో రహస్యంగా మట్కాను నిర్వహిస్తున్నారు. ఎవరైతే మట్కా డబ్బులు తీసుకుంటారో వారే సంబందిత వ్యక్తి పేరు మీదా ఓపెనా, క్లోజా అని రాసుకుని వారికి ఒక రహస్య సంఖ్య నెంబర్ ను ఇస్తారు. ప్రతి రోజు మట్కా ఓపెన్, క్లోజ్ రెండు సమయాలలో నిర్వహిస్తారు. మొదటిది కోన్ని మట్కాల నిర్వహణ సమయం ఆన్ లైన్ లో మధ్యహ్నాం 3.15 నిమిషాలకు ఓపెన్ జరిగితే, క్లోజ్ సాయంత్రం 6 గంటలకు అవుతుంది. రాత్రి వేళకు సంబందించినధి ఓపేన్8.45,క్లోజ్ రాత్రి 11.20 నిమిషాలకు జరుగుతుంది. ఎవ్వరైతే ఎ మట్కాపై డబ్బులను పందే కాస్తారో వారు ఆన్ లైన్ లొ చూసుకుని వారికి కేటాయించిన నంబర్ తో బుకీలను, బీటర్ లను ఆశ్రయిస్తే వారు గెలిచిన డబ్బులన డబ్బులను అందిస్తారు. ఆన్ లైన్ విధానం కావడంతో ఈ ఆటలో వేల మంది అడుతు తమ జీవితాలను పణంగా పెట్టుకునీ మట్కా అడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మట్కా నిర్వహకులపై షీట్ లను ఓపేన్ చేసిన చరిత్ర ఉంది. అయినప్పటికి చాలమంది ఇంకా మట్కాను వీడటం లేదు. ఇప్పటికి నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు చాల ప్రాంతాలలో మట్కా రాసే బుకీలు, బీటర్లు మట్కా ఆడే వారివద్ధ నగధును తీసుకుని ఎజేంట్ లకు డబ్బులు చేరవేస్తున్నారు. . నిజామాబాద్ జిల్లాలో వందల మంది మట్కా బీటర్ లు నిత్యం పనిచేస్తున్నారు. ముఖ్యంగా నగరంలో శాంతినగర్, ఆటోనగర్ లోని గౌసియా మజీద్ వద్ద, నయా బ్రిడ్జి, డైరీ ఫాం, మిర్చికంపౌండ్, నిజాంకాలనీ, నాగారం, మాలపల్లి, ఆటోనగర్ లోని సీఎం రోడ్, హెూటల్ చౌరస్తా, బాబాన్ సాహెబ్ పహాడ్, హబీబ్ నగర్, ధర్మపురి హిల్స్, ధర్మపురి హిల్స్ లోని మదీనా ఈద్గా, సారంగాపూర్ లోని నెహ్రూనగర్ ప్రాంతాల్లో మట్కా నిత్యం కొనసాగుతుంది. నేడు మట్కా ఆన్ లైన్ జూదంగా మారడంతో యువత ముఖ్యంగా విద్యార్ధులు, ఉద్యోగులు కుడా ఈ జూదం మాయాలో పడుతున్నారు. వ్యాపారులు, కోందరు ఖాకీ సిబ్బంది కుడా మట్కాలో అరితేరి ఉన్నారు. పేరు మట్కా జూదం చిన్నగా కనిపిస్తున్న దాని నేట్ వర్క్ పరంగా చాల ప్రభావవంతమైనది. దాని బుకీలతో పాటు బీటర్ ల చీట్టా పోలిస్, ఇంటలీజెన్స్ వద్ద ఉన్న వారిని చూసిచూడనట్టు ఉంటారని కోన్ని ఎరియాలలో స్టేషన్ లవారిగా మామూళ్లు ఉండటంతో ఈ వ్యవహారం గుట్టుగా సాగిపోతుంది అనే విమర్శలు లేకపోలేదు. మట్కా ఆన్ లైన్ లో నడుస్తుండటంతో కోన్ని చెల్లింపులు ఎలాక్ట్రానికి చెల్లింపుల రూపంలో సాగుతుంది అనే వాధనలు ఉన్నాయి. సమాజానికి చేటు చేసే మట్కా లాంటి జూదం చార్టుల నుంచి ఆన్ లైన్ లోకి మారడం చాలాదారుణం. ఎన్నోకుటుంబాలను నాశనం చేసిన ఆన్ లైన్ మట్కాపై పోలిస్ శాఖ ఉక్కు పాధం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







# తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి



**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం.** అక్షర విజేత తల్లాడ:తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని వైద్య ఆరోగ్య పరిస్థితిపై తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీ మండలంగా ప్రకటించాలని వినతి పత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ మండలంలో గత నెల రోజుల నుండి మండలములో ఏ గ్రామం చూసిన ఏ ఇల్లు చూసినా ప్రతి ఇంటికి అందరూ వైరల్ విష జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితి ఇలా కొనసాగితే మండలంలో ప్రజలకు ఇంకా రోగాలు ప్రబలిపోయి పలు ఇబ్బందులకు దారితీస్తాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం యంత్రాంగం స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకమైనటువంటి ఆరోగ్య సదస్సులు నిర్వహించి రక్తనమోనాలు సేకరించి ఉన్నటువంటి రోగాన్ని గుర్తించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని భాజపా డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,నాయకులు ధూపాటి భద్రరాజు,మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు,మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయి చందు,మండల కార్యదర్శి రాయల రమేష్,యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి సుధాకర్, చల్ల నరేష్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు గొల్లమందల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డీఆర్డీఓ సాయాగౌడ్, అదనపు ఎస్పీ బస్వారెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులకు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు . .

కాగా, రక్షాబంధన్ వేడుకను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు సోమవారం ఉన్నతాధికారులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారీలు, వివిధ స్వచ్చంద సంస్థల ప్రతినిధులు సైతం కలెక్టరేట్ కు వచ్చి అధికారులకు రాఖీలు కట్టారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితర అధికారులకు రాఖీ ధారణ గావించి, రక్షా బంధన్ ప్రాశస్త్యాన్ని చాటారు.

# నర్సంపేట హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**అక్షర విజేత నర్సంపేట**/బాంగ్లాదేశ్ లో హిందూవుల పై జరుగుతుంన్న మారణ కాండకు నిరసనగా హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ లో మానవహారం తో ముగిసింది. ఈ కార్యక్రమం లో హిందూ సంఘాల ఐక్య వేదిక నర్సంపేట అధ్యక్షులు పంజలా వెంకట్ ఆర్ ఎస్ ఎస్ సంఘచాలక్ మోతె సమ్మిరెడ్డి మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లో రిజర్వేషన్ లకు వెతిరేకంగా బాంగ్లాదేశ్ ప్రభుత్వం పై పోరాటం మొదలై సుప్రీం కోర్ట్ రద్దు చేసినప్పటికి అక్కడి ముస్లిం అల్లరి మూకలు మైనారిటీ లైనటువంటి హిందువుల ఇల్ల పై దాడులకు తెగపడి ఆస్తులను లూటి చేసి తగలపెట్టి మహిళలను హత్యాచారం చేస్తు ఎంతో మంది హిందువులను హత్య చేసారని కావున ప్రపంచ దేశాలలోని హిందువులందరు ఏకమై ఇలాంటి దాడులను కండించాలని ఇలాంటివి పునరావృతం కాకూడదని బాంగ్లాదేశ్ ముస్లిం అల్లరి మూకలను హెచ్చరించారు




ఈ కార్యక్రమం లో వివిధ హిందూ సంఘాల బాధ్యలు తవుట్ రమేష్, చిప్ప బీమ్ రాజు, రేణుక,మల్యాల రవి, కృష్ణ మోహన్,మేరుగు శోభన్, మల్యాల వంశీ కృష్ణ, రంగనాథ్ స్వామి,గజ్జల దేవేందర్,వసంతరావు,వేల్పుల శ్రీధర్,కమ్మంపాటి ప్రతాఫ్,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, స్వరూప, వసంత కుమారి, సరిత,శీలం రాంబాబు, కొంపెల్లి రాజు,సందీప్ రాకేష్ తదితర హిందూ సంఘాల బాధ్యలు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్

**అక్షర విజేత మరిపెడ:**–రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసామానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ. దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే అపూర్వంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటు న్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి



ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పెద్ద చరిత్రనే ఉంది. ఈ పండుగను జరుపుకునే ఆచారం వెనుక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కుమార్తె అయినా మానుకోట జిల్లా మాజీ ఎంపీ కవిత తన అన్న రవిచంద్ర కు తమ్ముడికి రాఖీ కట్టి రాఖి అన్న చెల్లెల అక్క తమ్ముళ్ల అనుబంధానికి రక్షా బంధన్ రాఖీ పండుగ ఎంతో ప్రాముఖ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగ జరుపుకుంటారని వారన్నారు.






# చెట్టుకు రాఖీ కట్టిన మంజుల రాజనర్సు



**అక్షర విజేత సిద్దిపేట**రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తమ నివాసంలో ఉన్నటువంటి చెట్టుకు ఆవు పేడతో తయారు చేసిన రాఖీని కట్టి వృక్ష బంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. చెట్లు మానవ మనుగడకు అతి ముఖ్యమని, ప్రజలందరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజులకు మొక్కలు నాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మాటలు రాని అమాయకురాలు

## ఆవేదన అడ్రస్ చెప్పలేనిస్థితిలో మహిళా

**అక్షరవిజేత పెబ్బేరు**ఈ ఫోటోలో ఉన్న ఆమె కు మాటలు రావుఅందాజా రెండు నెలల నుండి వనపర్తి సఖి సెంటర్లో ఉంటుంది. ఆమె పేరు మాత్రం ,సునీత అని రాయగలుగుతుందిఆమెకు తల్లి తండ్రి ఉన్నారని ఒక బాబు ఉన్నారని, ఈమెకు వికలాంగుల పెన్షన్ కూడా




వస్తుందని సైగ ద్వారా తెలియజేస్తుంది. విపరీతమైన బాధతో ఏడుస్తుంది. కానీ అడ్రస్ చెప్పలేకపోతోంది. దయచేసి ఈమె అడ్రస్ తెలిసే వరకు ఫార్వర్డ్ చేయండి. ఈమె తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తినే కాబట్టి అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు గ్రూపులలో షేర్ చేయండి ప్లీజ్ఈమె గురించి తెలిసిన వాళ్ళు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు 08545233441 8297131371

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత నిర్మల్** ప్రతినిధి మామడ, ఆగస్టు 19: మామడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08 ఎస్సెసి బ్యాచ్ కలిసి చదువుకున్న విద్యార్థులు 16 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు గుణాజి ఆడే, సురేష్ , వెంకన్న, అనిల్, నఫియా ఖాన్, జయశ్రీ చక్రధర్ ను పూర్వ విద్యార్థులు గురువులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.. సాయంత్రం వరకు సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థులు జకీర్, నరేష్ ,గణేష్, సాగర్ ,శ్రీనివాస్, రమేష్ ,తిరుమల, కల్యాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రాఖీ కట్టిన ఎస్సీ కాలనీ ఆడపడుచులు

**అక్షర విజేత చిన్నంబావి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ లోని ఆడపడుచులు రాఖీ పౌర్ణమి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి రాఖీలు కట్టడం జరిగింది. అమ్మాయిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ఆడపడుచులు మాట్లాడుతూ సమాజంలో ఆడపడుచులకు సమాన హక్కులు కల్పించాలని, ఆస్తిలో సమాన వాటా ఇవ్వాలని, వితంతు మహిళలు ఆలయ ప్రవేశం చేయొచ్చని, విద్య ఉద్యోగాల్లో మహిళలకు అవకాశం కల్పించాలని, అన్ని రంగాలలో అవకాశాలను కల్పిస్తూ స్త్రీ జాతి గర్వపడేలా, పురుషులతో సమానంగా, స్త్రీలు స్వేచ్ఛ జీవితాలను గడపాలని మహిళల పట్ల ఉన్నతమైన ముందస్తు ఆలోచన విధానంతో స్త్రీలను తోబుట్టువులుగా ఆలోచించి వారి శ్రేయస్సు కోసం భారత రాజ్యాంగంలో లిఖించి చెరగని ముద్ర వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మా పెద్దన్నయ్య అని అందుకే ప్రతి సంవత్సరం ఆడపడుచులందరూ మొదటి రాఖీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కట్టి తర్వాత మన తోబుట్టువులకు కట్టాలని అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ మహిళల కోసం చేసిన కృషికి అర్థం ఉంటుందని ఎస్సీ కాలనీ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ములకలపల్లి డబ్బా నరసింహ, బచ్చలకూర స్వామి, చారకొండ బాబు, మిద్దె కావలి స్వామి, కాలనీలోని పిల్లలు, పెద్దలు, కాలనీ ఆడపడుచులు అందరూ పాల్గొని రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వీట్లు పంచుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ, తదితర అంశాల గురించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని నీట్ యూనిఫామ్ తో విధులు నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో ఎవరైనా వృద్ధులు కానీ ఇతరులు కానీ రోడ్డు దాటేతందుకు ఇబ్బంది పడితే వెంటనే అక్కడికి వెళ్లి రోడ్డు దాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రమత్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఈ చాలన్ పెట్టి కేసులు వేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ పడ్డప్పుడు ఎవరైనా సిగ్నల్ జంప్ చేసే ప్రయత్నం చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని సూచించారు. అనుకోని పకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు వెంటనే చేయవలసిన విధుల గురించి అవగాహన కల్పించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడకుండా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసే విధంగా రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయకుండా చూసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రథమ చికిత్స తదితర అంశాల గురించి పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఏరి కోరి ప్రమాదాలు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రమాదంలో కాలు కానీ చెయ్యి కానీ ఏదైనా విరిగితే దాని బాధ అనుభవించిన వ్యక్తికి తెలుస్తుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. కోమటి చెరువు, సిద్దిపేట బైపాస్ రోడ్, రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ తదితర ప్రదేశాలలో బైక్ రైడ్ నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి బైక్ రైడ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, ఏఎస్ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.






## రక్షాబంధన్ ఆత్మీయ, ఆప్యాయతకు రక్షణ కవచంలాంటిది

**–బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రక్షబందన్ అక్కాచెల్లెళ్ల–అన్నాదమ్ముల ఆత్మీయ, ఆప్యాయత బంధానికి రక్షణ కవచంలాంటిదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రపంచ మానవాళికి ఆయన రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్షాబంధన్ తరతరాలుగా భారతదేశ సంస్కృతులు, ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత, అనుబంధాలు, ప్రేమానురాగాలు, వాత్సల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై..కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి, సాంప్రదాయం, ఆచార వ్యవహారాలు, ఉమ్మడి కుటుంబంలో భిన్నత్వంలో ఏకత్వం, ఐక్యత వారిని మంత్రముగ్ధుల్ని చేస్తున్నవని, మన భారతదేశ సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ..రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు, ఐకమత్యం పెంపొందించాలని, ప్రపంచ మానవాళికి భారతజాతి లౌకికత్వ పరిమళాలు గుబాళించాలని మహేందర్ గౌడ్ ఆకాంక్షించారు. అనంతరం మహేందర్ గౌడ్ నివాసంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మహేందర్ గౌడ్ కుమార్తె అమూల్య సోదరుడైన సాయి చరణ్ కు రాఖీ కట్టగా..మహేందర్ గౌడ్ సోదరీమణులు బుర్ర రమ, మామిండ్ల వినోద, బత్తిని హేమలత, పూజారి రాధిక లు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.



## మలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**అక్షర విజేత చిన్నంబావి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో వీపనగండ్లా పి ఎచ్ సి పరిధిలోని అమ్మయిపల్లి గ్రామంలో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ విష జ్వరాలు రాకుండా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. హెల్త్ ఎజుకేటర్ కేశవులు మరియు స్థానిక సిబ్బందిచే గ్రామంలో సందర్శించి జ్వరా సర్వే మరియు ఆంటీ లార్వాల్ సర్వే చేస్తూ డెంగు పాజిటివ్ కేసుల ఇంటిని సందర్శించి ప్రతి ఇంటిలో పైరిత్రమ్ స్ప్రే చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా హెల్త్ ఎజుకేటర్ మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు అధికసంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా,మెదడువాపు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ,ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా



డ్రమ్ములు,కుండలు సంపులను శుభ్రంగా కడుకొన్ని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచి నీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు. అదేవిదంగా ప్రతి సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు,కిటికీలు మూసుకొని ఉంచుకోవడంతో పాటు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని దోమల నివారణ కాయల్స్ వాడాలని చూచించారు. జ్వరం వచ్చిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సెంటర్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర,కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ( ఎన్జీవో )ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ చారకొండ బాబు,మరియు,కేశవులు హెచ్ ఈ ఓ,జిల్లా ఏఎల్ఓ టీమ్ సభ్యులు స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు,జహంగీర్,అండ్ బ్రీడింగ్ చెక్కర్ రవి,ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలు,గ్రామ శానిటేషన్ సిబ్బంది మునిస్వామి పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గట్టు -ఆరగిద్ద బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం..

## ప్రయాణికులు క్షేమం.



**అక్షర విజేత గట్టు:**గట్టు:తెల్లవారు జామున 4.30 కి గట్టు నుండి ఆరగిద్ద మద్దలబండ మీదుగా గద్వాలకు బయలుదేరిన బస్సుకు మద్దలబండ దాటిన తర్వాత మల్దకల్ సమీపంలో బస్సు స్టేరింగ్ విరిగి బస్సు అదుపు తప్పి రోడ్డు పక్క ఓ చెట్టు సమీపానికి చేరుతుండగా డ్రైవర్ చాకచక్యంగా బ్రేకులు వేసి బస్సు అదుపు చేశాడు, బస్సులోని ప్రయాణికులు వూపిరి పీల్చుకొన్నారు.హైదరాబాద్ రైలుకు పోవడానికి బస్సులో చాలామంది ఉన్నారు, కొందరు రైలు సమయానికి చేరుకోవడానికి హైదరాబాద్, కర్నూలు వివిధ జిల్లాలకు పోవడానికి సరైన సమయంగా బయలుదేరిన బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.కొందరు కాలినడకన మల్దకల్ కు చేరి వేరే బస్సుల్లో వివిధ ప్రాంతాలకు చేరుకున్నారు.కొంతమంది వారి బంధువులకు సమాచారం చేరవేసి మోటార్ సైకిళ్ళు తెప్పించుకుని రైలు సమయానికి గద్వాల స్టేషన్ చేరారు. కొంత మంది నడిచి వచ్చి మల్దకల్ కు చేరి బస్సుకు గద్వాలకు బయలుదేరిన, కాలాతీతమై రైలు వెల్లి పోయిన పరిస్థితి ఎదురైంది.కొంతమంది యువకులు వారి వారి స్నేహితులకు ఫోన్లు చేసి బండ్ల తెప్పించుకుని రైలు సమయానికి చేరుకోవడానికి తీవ్రంగా శ్రమించ పరిస్థితి వచ్చింది, కొంత మంది కదులుతున్న రైలు ఎక్కి హైదరాబాద్ మహబూబ్నగర్ తదితర పట్టణాలకు పోతున్న పరిస్థితి కనిపించింది.

అద్వానమైన రోడ్డు అడిగే వాడులేడు..!

జోగులాంబ గద్వాల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారి, మోకాలి లోతు గుంతలు పడి అధ్వానంగా మారి నరకకూపంగా మారిన కానీ అటు అదికారులు కానీ, ఇటు రాజకీయ నాయకులు కాని అడిగే నాథుడే లేదని ప్రజలు చర్చించుకొంటున్నారు.ముఖ్యంగా గద్వాల -అయిజ.మల్దకల్-గట్టు.. తదితర ప్రాంతాల్లో బారి వాహనాలు తిరిగి రోడ్లు అధ్వానంగా మారాయి.ఈ రోడ్లలో ప్రయాణించిన వాహన దారులకు, చాలామంది ప్రయాణికులకు ప్రమాదాలు జరిగాయి, చాలామంది నడుములు విరిగాయి.

బస్సు డ్రైవర్ లు, గట్టు - బలగేర రూట్ లో డ్యూటీకీ రావాలంటే తలపానం తోకకు వస్తుందని ఆవేదన చెందుతున్నారు.బస్సులో ఎక్కిన ప్రతి విలేకర్లుకు " ఈ రోడ్డు గురించి రాయండి సార్" అని మొర పెట్టుకుంటున్నారు.ఎంత రాసిన కాని దున్నపోతు మీద వర్షం కురిసినట్టుంది, గుంతలకు పిడికెడు మట్టి చేసేవారు లేరని, ప్రజలు.. రాజకీయ నాయకులపై, అదికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు.

# నగరంలో భారీ వర్షం

**వాహనాల ట్రాఫిక్ జామ్**

**లోటట్టు ప్రాంతాలు జలమయం**

**విద్యుత్ కు అంతరాయం**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నిజామాబాద్ నగరంలో గంట పాటు ఏకధాటిగా కుండపోతగా వర్షం కురుస్తుంది. దీంతో వర్షం దాటికి ప్రధాన రోడ్ల కాకుండా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి . దాదాపు గంటకుపైగా కురిసెన భారీ వర్షానికి రోడ్లన్నీ జల మాయమయ్యాయి. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక లోటట్టు ప్రాంతాలైన బర్కత్పురా, చంద్రశేఖర్ కాలనీ, గౌతమ్ నగర్, దుబ్బ, బోధన్ రోడ్, వెంగళరావు కాలనీ, ధర్మపురిహిల్స్ , వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో ఇంట్లోకి వర్షం నీరు చొరబడి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కంటేశ్వర్ రైల్వే కమాన్(ఆర్ యు బీ ) వద్ద వర్షపు నీటికి భారీగా నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఎదురైంది. అక్కడ వర్షపు నీరు బరిగా చేరడంతో చెరువు తలపించింది. ఇదిలా ఉండగా బారీగా కురుస్తున్న వర్షం కు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు విద్యుత్ను తొలగించారు.



# పెబ్బేరులో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు లైఫ్ స్టైల్ ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్, అధ్యక్షులు వెంకటన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా మంది ఫోటోగ్రాఫర్స్ వృత్తిపరంగా కెమెరాను నమ్ముకొని,అదే జీవితంగా భావించి మనగూడ సాగిస్తున్నారని,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లను చేతి వృత్తులుగా గుర్తించాలని, ప్రోటోగ్రాఫర్స్ కు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోటి ఫోటోగ్రాఫర్ మధు కుటుంబానికి సోమవారం రోజు ఇరవైవేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగ రాములు,విజయ్, వెంకట్రామారెడ్డి, ఆంజనేయులు, కృష్ణ,చంటి,మహేష్, సుధాకర్,ఖాజా,శీను, విజయ్,తిరుపతి,శివ, బీచ్ పల్లియాదవ్,శివరాజు,తిరుపతి , నరేష్, పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ మాజీ ఎమ్మెల్యే

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భోగ రమేష్ కుమారుడు మృతి చెందడంతో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మినరల్ వాటర్ సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ పరామర్శించారు. అధైర్య పడవద్దని మాజీ ఎంపిటిసి కుటుంబాల సభ్యులకు మనోధర్యాన్ని అందజేశారు.



## 'ఎస్పీఎంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి'



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘంఎన్నికలు నిర్వహించాలని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారంమంత్రి అధికారిక నివాసంలో ఆయనను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీఎంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు గత 6 సంవత్సరాలుగా నిర్వహించడం లేదని, దానివలన కార్మికులకు దక్కాల్సిన హక్కులను యాజమాన్యం కాలరాస్తుందని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి.

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజుమొత్తం18ఫిర్యాదులు వచ్చాయి.అనంతరం కలక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో వేగం పెంచాలని సూచించారు. ఆయా శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను అధికారులకు గుర్తు చేశారు. వచ్చే ప్రజావాణి లోగా ఇప్పుడు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందితో కలిసి రాఖీ వేడుకలను జరుపుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ రమ్య నాగరాజు

**రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్.**

**అక్షర విజేత గద్వాల:** రాఖీ పండుగ సందర్భంగా నేడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సోదర సోదరీమణుల ఆప్యాయత మరియు అనురాగలకు ప్రతీకగా జరుపునే రక్షాబంధన్ వేడుక మున్సిపల్ సిబ్బందితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.రాఖీ పండుగ శుభ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సిబ్బందితో కలిసి జరుపుకోవడం పట్ల మున్సిపల్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంట మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగం మరియు టౌన్ ప్లానింగ్ విభాగం మరియు శానిటేషన్ విభాగం మొదలగు అన్ని విభాగల సిబ్బంది తదితరులున్నారు.



## మధిరలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం**

**కేకు కత్తిరించి అనంతరం పండ్లు స్వీట్స్ అందించి**

**మానవత్వం చాటుకున్న ఫోటోగ్రాఫర్లు**




**అక్షరవిజేత, మధిర** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మధిర పట్టణంలో ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో మధిర పట్టణ ఫోటోగ్రాఫర్ల సహకారంతో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలోమధిర మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫేర్స్ ప్రెసిడెంట్ అంగడాల పార్వతి గోపినాథ్, సెక్రటరీ యడవల్లి శ్రీధర్, అధ్యక్షులు శ్యామారావు , జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు, రాంబాబు,లక్ష్మణ్ ,కోటేశ్వరరావు,శ్రీనివాసరావు, జగన్, నవీన్, రత్నాకర్, కిరణ్, నరేంద్ర, మీరా, విజయ్, శ్రీకాంత్, కార్తీక్, జయపాల్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ అన్నదానం నిర్వహించిన మధిర ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల సదన్ చిన్నారులకు పోలీస్ శాఖ సహకారం ఎల్లపుడూ ఉంటాయి

**జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**




**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** రాఖీ పండుగ సందర్భంగా సోమవారం బాల సదనం చిన్నారులు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కి రాఖి కట్టి, చిన్నారులు తాము స్వయంగ తయ్యారు చేసినా క్రాఫ్ట్ వర్క్ డిజైన్ లను అందజేసి ఎస్పీ ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్నారులు చూపించిన ప్రేమ మరియు ఆప్యాయత, ఏలాంటి కల్మషం లేని వారి చిరునవ్వులు తమకు ఎంతో ఆనందం కలిగిస్తాయని, వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం తమకు సంతోషంగా ఉందని అన్నారు.జిల్లా లో ఆదరణ పొందనీ చిన్నారులను ప్రతి సంవత్సరం స్మైల్, మష్కాన్ ఆపరేషన్స్ చెప్పట్టి గుర్తించి చేరదియ్యడం జరుగుతుందని, బాల సదనం లో చదువుతున్న చిన్నారులకు పోలీస్ శాఖ తరుపున సహయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని, చిన్నారులు కూడా శ్రద్ధ తో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేసి చిన్నారుల విద్య వివరాలు, వారి ఆక్టివ్ స్వభావాలు, సెమీ ఆర్ఫన్ చిన్నారుల కుటుంబాల పరిస్థితులను బాల సదనం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, డీసీపీఓ నరసింహ, సూపరిండెంట్ సుధారాణి, బాల సదనం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## పెళ్లి బరత్ లో గొడవ

**అక్షర విజేత, కొమురవెల్లి** గౌరాయపల్లి గ్రామానికి చెందిన శాకంపల్లి కరుణాకర్ రెడ్డి యొక్క కూతురి వివాహం జరిగిన తర్వాత గౌరాయపల్లి గ్రామంలో ఆదివారం రోజు రాత్రి బరత్ జరుగుతుండగా అదే గ్రామానికి చెందినటువంటి పెద్ది మధు రెడ్డి, నరెడ్ల కిరణ్ రెడ్డి, అనిల్ రెడ్డి అను ముగ్గురు వ్యక్తులు కారులో వేగంగా నాపైకి రాగా నా కాలుకు స్వల్పంగా గాయం అయిందని నాకు కారు ఏ విధంగా తాకిస్తావు అని నేను అడగగా కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు వచ్చి నన్ను నెట్టివేసినారు. మా ఇంటి ముందు ఉన్న పచ్చని పందిరి కూల్చివేసినారని, నా ఇంటి అద్దాలు ధ్వంసం చేసినారని నా మరదలు అయినటువంటి శాకంపల్లి రాణి కి తలకు రక్త గాయం అయినదని నా భార్య పిల్లలకు కూడా గాయాలు అయ్యాయని కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ జీవిత బయోగ్రఫీ ..



**అక్షర విజేత నేలకొండపల్లి** పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. 9 ఏళ్ల క్రితం వరకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా.. నేరుగా ఎంపీగా పోటీ చేసి అప్పటి వరకు రాజకీయాల్లో పాతుకుపోయిన వారిని ఓడించి సంచలనం సృష్టించారు. అసలు ఎవరీ పొంగులేటి.. ఎందుకు ఈయనకు ఇంత ఆదరణ అని రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి.. చిన్న చిన్న కాంట్రాక్టులు చేసుకుంటూ.. ఒక పెద్ద కాంట్రాక్టర్ గా ఎదిగారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం అనే చిన్న గ్రామం నుంచి ఎదిగిన పొంగులేటి.. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రంగా మారిపోయారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో.. ఆయన రెవెన్యూ గృహ సమాచార శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినారు. మరి ఒక సాధారణ రైతు బిడ్డ నుంచి.. ఈ రోజు కేబినెట్ మంత్రిగా పొంగులేటి ఎదిగిన తీరు.. ఆయన పొలిటికల్ జర్నీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం..

1965 అక్టోబర్ 28న జన్మించిన పొంగులేటి.. 2013లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2014 ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా పోటీ చేసి.. సమీప ప్రత్యర్థి నామా నాగేశ్వరరావుపై దాదాపు 11 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. ఆయన గెలవడంతో పాటు.. తన అనుచరుల్లో ముగ్గుర్ని ఎమ్మెల్యేలుగా వైసీపీ నుంచి గెలిపించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత.. వైఎస్సార్ కాంగ్రెస్ లాంటి ఆంధ్ర ముద్ర ఉన్న పార్టీ నుంచి పోటీ చేసి.. ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవడం రాజకీయంగా సంచలనం సృష్టించింది. కానీ, ఆ తర్వాత పొంగులేటితో పాటు వారంతా.. అప్పటి టీఆర్ఎస్ లో చేరిపోయారు.

పొంగులేటి పార్టీలోకి వచ్చినా.. సిట్టింగ్ ఎంపీగా ఉన్నా ఆయనకు 2018లో టీఆర్ఎస్ టిక్కెట్టు ఇవ్వలేదు. అయినా కూడా ఆయన పార్టీకి విధేయంగానే ఉన్నారు. ఏ పదవి లేకపోయినా.. ఖమ్మం జిల్లా నుంచి టీఆర్ఎస్ కు పెద్ద దిక్కుగానే కొనసాగారు. అయితే.. 2018 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పొంగులేటి వ్యతిరేకంగా పనిచేశారనే ఆరోపణలు గుప్పుమన్నాయి. అందుకే పొంగులేటిని కేసీఆర్ దూరం పెడుతూ వచ్చారంటూ పుకార్లు వినిపించాయి. అయినా కూడా పొంగులేటి బీఆర్ఎస్ లోనే కొనసాగారు. కానీ, 2023 ఎన్నికల కంటే ముందు.. పొంగులేటి సంచలన ప్రకటనలు చేశారు. బీఆర్ఎస్ లోనే ఉంటూ.. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ సాధన ఆశయాలు నేరవేరడం లేదంటూ%8% బహిరంగంగానే వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు.

ఇలా పొంగులేటి వర్సెస్ బీఆర్ఎస్ గా సాగిన పోరుకు.. కేసీఆర్ ముగింపు పలికారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనే కారణంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇక ఇక్కడి నుంచి జూలు విదిల్చిన సింహంలా పొంగులేటి రెచ్చిపోయారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన తర్వాత పొంగులేటి కోసం బీజేపీ, కాంగ్రెస్ పోటీ పడ్డాయి. తమ పార్టీలో చేరాలంటే తమ పార్టీలో చేరాలని.. సంప్రదింపులు జరిపాయి. అన్ని విధాల ఆలోచించిన పొంగులేటి.. కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయించుకుని.. ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. తన చేరిక సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన సభ.. తెలంగాణ రాజకీయ చరిత్రలోనే అతి పెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోయింది.

ఇక అక్కడి నుంచి పొంగులేటి నేరుగా కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ.. చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది సీట్ల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనంటూ.. రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ కే సవాలు విసిరారు. ఆ తర్వాత ఆయనపై ఐటీ దాడులు జరిగినా.. ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు.. తెలంగాణ వ్యాప్తంగా పొంగులేటి హవా కనిపించేలా చేసుకున్నారు. చెప్పినట్లుగానే.. పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థిని ఓడించి గెలవడంతో పాటు.. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ను 9 స్థానాల్లో గెలిచేలా చేశారు. భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినా.. ఆయన కూడా పొంగులేటి అనుచరుడే అనే టాక్ వినిపిస్తోంది. నేడో రేపో ఆయన కూడా కాంగ్రెస్ లో చేరే సూచనలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే.. ఎన్నికలకు ముందు చేసిన సవాలులో పొంగులేటి గెలిచినట్టే. 9 ఏళ్ల క్రితం కనీసం రాజకీయ నేపథ్యం లేకుండా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన పొంగులేటికి.. అతి తక్కువ కాలంలో ఇంత ధైర్యం, తెగువ, ముఖ్యమంత్రి స్థాయి ఎదిరించి నిలిచే మొండితనం ఎలా వచ్చిందనేది ఇప్పటికీ ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. ఇదే విషయం ఖమ్మం జిల్లా ప్రజల్ని అడిగినా, పొంగులేటి అనుచరులను అడిగినా.. ప్రజలతో ఆయన కలిసిపోయే తత్వం.. కష్టం అని ఎవరు తలుపు తట్టినా స్పందించే గుణం.. డబ్బు కంటే మనిషికి విలువిచ్చే ఆయన మంచితనమే.. ఇప్పుడు ఇలా ప్రజాధరణ రూపంలో దక్కుతుందని అంటున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలియాస్ శ్రీనన్న అంటే.. పేరు కాదు.. ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాజకీయాల్లో ఒక బ్రాండ్ గా మారింది. శ్రీనన్నకు జనం బలమైతే.. జనానికి శ్రీనన్న బలం. మరి ఒక రైతు బిడ్డ.. ఈ రోజు మంత్రిగా మారడంపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు రుణమాఫీ పై అన్ని మండలాల్లో ప్రజావాణి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా 12-12-2018 నుండి ఆగస్టు 15 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిలో రుణమాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవసాయ అధికారులు ఏవో లు.మంగళవారం (20-08-2024) నుండి 30-08- 2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు రుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను ఏఓలను. కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగిందని అన్నారు.

## సోదరభావంతో రక్షాబంధన్

**ఆత్మీయత, అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ**

**అక్షరవిజేత,కంగ్టి** :మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రక్షాబంధను సోదర భావంతో నిర్వహించుకున్నారు.ఆత్మీయత, అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను సోదర సోదరీమణులు కనుల పండువగా నిర్వహించారు. అక్కా, చెల్లెల్లు దూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు చేరుకొని అన్నదమ్ములకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఒకరికొకరు రక్షగా ఉంటామంటూ మాట ఇచ్చి పుచ్చుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ, మిఠాయి దుకాణాలు కళకళలాడాయి. మండలాల్లోని అన్నిగ్రామాల్లో తమ తోబుట్టువులుగ్రామాల నుండి రావడంతో ప్రతి ఇంట పండుగా వాతావరణం నెలకొంది.



అక్షర విజేత

# మైనింగ్ పర్మిషన్ లేకుండానే అక్రమ తోలకాలు

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న**

**మట్టి ఇసుక వ్యాపారులు**

**సిండికేట్ గా మారిన మట్టి ఇసుక వ్యాపారులు**

**వంత పాడుతున్నది అధికారగణమేనా?**



**అక్షర విజేత. అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ప్రకృతిలో దొరికే సహజ వనరులను ప్రజలందరూ సమానంగా అనుభవించడానికి హక్కు ఉన్నప్పటికీ కొందరి అత్యాశ స్వార్థ చింతన, అధికారుల అండదండల మూలంగా సామాన్యులకు సహజ వనరులు అందని ద్రాక్షగా మారిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యజీవితంలో అందరికీ అవసరమైన ఇసుక ను వ్యాపారమయం చేసి అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు విరివిగా వినిపిస్తున్నాయి. ఇసుకాసురులు సిండికేట్ గా ఏర్పడి అందిన కాడికి దోచుకుంటున్నారని, దీనికి అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉంటున్నాయనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎన్నిసార్లు ఎన్ని సంఘటనలు జరిగినా, ఎన్ని కేసులు పెట్టి పెనాల్టీ విధించినా స్థానిక అధికార గణం ఇసుమంతైన మార్పు తీసుకురావడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో నిత్యవసర సరుకుగా మారిన ఇసుక వ్యాపారం అశ్వారావుపేటలో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని చెప్పవచ్చు. మరి కొంతమంది ఇంకో అడుగు ముందుకు వేసి ఆంధ్ర నుండి గోదావరి ఇసుకను సైతం దొడ్డి దారిన అశ్వారావుపేటలో మార్కెట్ చేస్తున్నారంటే ముక్కున వేలేసుకోవాల్సిందే. ఇంత నిత్యవసర సరుకుగా మారిన ఇసుకపై ప్రభుత్వానికి ఒక పద్ధతి లేకపోవడంతో ఇదే అదనుగా భావించిన ఇసుకాసురులు అధికారులను ఆకట్టుకొని తమ వ్యాపారం ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయం నుండి కూపన్ల సిస్టం ఉండేదని, దీని ద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం వచ్చేదని, తర్వాత ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అవసరాలను ప్రభుత్వమే తీర్చేదని, దాని ద్వారా ట్రాక్టర్ల యజమానులు, ప్రజలు కూడా తమ అవసరాలను గట్టెక్కించుకున్నారని, తర్వాతి కాలంలో ఆన్లైన్ ఎత్తివేయడం, కూపం సిస్టం కూడా లేకపోవడంతో, అధికారులను ఆకట్టుకొని కొంత ముడుపులు చెల్లించుకుంటూ ఇసుకాసురులు సిండికేట్ గా దోచుకుంటున్నారని, ప్రభుత్వ పథకాల పేరుతో కొందరు నాయకులు భారీ వ్యాపారమేనిర్వహించారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఇప్పటికే మండలంలోని అనంతారం, నారాయణపురం, దురదపాడు. గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలపై ఇసుక మేటలు వేయడంతో ఒకవైపు రైతులు ఆందోళనలో ఉండి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉంటే. దొరికిందే అదునుగా ఈ సిండికేట్ దారులు రైతులకు తెలవకుండానే రాత్రి సమయాల్లో కూడా యదేచుగా ఇసుకను ఖాళీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆలోచించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలు మానుకొని ప్రజలకు అనుకూలంగా ఉండే పద్ధతులు, విధి విధానాలను రూపొందించి అక్రమ వ్యాపారాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**మట్టితోలకాలకు నిబంధనలు వర్తించవా?**

ఈ రోజుల్లో గ్రామాలలో పట్టణాలలో గృహాలు నిర్మించుకోవాలన్నా ఏ సముదాయాలు నిర్మించుకోవాలన్నా మట్టితో చాలా అవసరాలు ఉన్నాయి. అటువంటి మట్టిని సైతం వ్యాపార మయంగా మార్చేసి కాసుల సంపాదనే ధ్యేయంగా అడ్డు అదుపు ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రజా జీవితాన్ని అతలాకుతలం చేస్తూ అసౌకర్యం కల్పిస్తున్నారని. ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో నుంచి మట్టి ట్రాక్టర్లు సమయం సందర్భం లేకుండా తెల్లవారుజామున నాలుగు గంటల నుండే మట్టి ట్రాక్టర్లు వీధుల వెంబడి షికార్లు చేస్తున్నాయని, దుమ్ము ధూళితో ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, మట్టితోలకాలకు పర్మిషన్లు ఇచ్చే అధికారులు ప్రజలకు ఇబ్బంది లేని సమయాల్లో పర్మిషన్లు ఇవ్వాలని అయినా మైనింగ్ పర్మిషన్ లేకుండా లోకల్ అధికారులు ఎలా పర్మిషన్లు ఇస్తున్నారని. ప్రజలు కోరుతున్నారు. మట్టి ట్రాక్టర్లు వేగ నియంత్రణ కూడా లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ప్రభుత్వ అధికారులు ఇటువంటి వాటికి పర్మిషన్లు ఇవ్వాలంటే నిబంధనలు పాటించాలని, వాటికీ ఏమి నియమ నిబంధనలు ఉంటాయో వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పామాయిల్ నర్సరీ సాకుగా చూపి నిబంధనలను ఉల్లంఘించి ఎర్రమట్టి తోలకాలు అక్రమంగా జరుపుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు విధివిధానాలను రూపొందించి అక్రమాలను నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఋణమాఫీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం అయోమయంలో రైతులు

**ఎన్నికల వాగ్ధానం గాలికొదిలేసిన నాయకులు.**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు**

**కొక్కెరపాటి పుల్లయ్య.**



**అక్షర విజేత అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కాంగ్రెస్ ఆద్వర్యం లోని తెలంగాణ ప్రభుత్వం ఋణ మాఫీ అమలు లో పూర్తిగా విఫలం అయిందని,ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను నేడు పాలకులుగా తుంగలో తొక్కారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు.మూడు విడతలు ఋణ మాఫీ లో ప్రభుత్వం వైఫల్యం పై ఆయన సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.అశ్వారావుపేట మండలంలో 9 బ్యాంక్ ల్లో సుమారు 12 వేల మంది రైతులు వ్యవసాయ ఋణాలు పొంది ఉన్నారని,మూడో విడత ఋణ మాఫీ తో మొత్తం 3328 మందికి మాత్రమే ఋణ మాఫీ అయినట్లు నివేదిక లు ఇచ్చారని,అందులోనూ కొందరికి మాఫీ అయినట్లు ఏ ఆధారం కనిపించడం లేదని అన్నారు.మార్గదర్శకాలు పేరుతో సాంకేతికారణాలు చూపించి రైతులను మోసం చేసారని తెలిపారు.గత 10 సంవత్సరాలు గా రేషన్ కార్డు లే జారీచేయని ప్రభుత్వం దాన్ని ఎలా పరిగణలోకి తీసుకుంటారని ప్రశ్నించారు?రెండు లక్షలు పైన ఉన్న ఋణం చెల్లిస్తే రెండు లక్షలు చెల్లిస్తాననడం రైతును మరింత అప్పులు పాలు చేయడమేనని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా షరతులు లేని ఋణ మాఫీ అమలు చేయాలని లేని పక్షంలో ఋణమాఫీ కాని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కోదాడలో రద్దీగా మారిన రాఖీబంధన్

**షాపులముందు కిటకిటలాడిన మహిళలు**

**ట్రాఫిక్ జామ్ కాకుండా నిఘా పెంచిన పోలీసులు**



**అక్షరవిజేత కోదాడ** రక్షాబంధన్ పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో రాఖీల కోసం మహిళలు షాప్ ల ముందు కిటకిటలడారు. తెలంగాణ-ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో చుట్టూ ప్రక్కల పరిసరా ప్రాంతల ప్రజలు గ్రామాల నుండి కోదాడకు వచ్చి రాఖీలు తీసుకొని వెళ్ళారు.పట్టణంలోని ఏ షాప్ ముందు చూసిన రద్దీగా కనిపించింది.ఆటోలు, రక్షాబంధన్ కోసం వచ్చిన మహిళల తో కోదాడ జన సందోహం గా మారింది. ట్రాఫిక్ పోలీసులు నిఘా పెంచి ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేస్తూ బాటసారులకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చేశారు.కోదాడ బస్టాండ్ కూడా మహిళలతో రద్దీగా కనిపించింది..

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను సోమవారం హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు సురేష్ - అంజనీ దేవి దంపతులు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లకు 5 గ్రాముల బంగారు ముక్కెరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి పురేంద్ర కుమార్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రావిర్యాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు డిప్యూటీ సీఎం**

**ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల, శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, రానున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు. రావిర్యాలలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఎక్కడ ట్రాఫిక్ మరియు జనాలకు ఇబ్బందులు రాకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సహా అధికారులను కేఎల్ఆర్ కోరారు.

నేడు సాయంత్రం 4 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రావిర్యాలకు చేరుకుంటారని.. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఏర్పాట్ల పరిశీలనకు తన కార్యాలయ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణలో ఉన్నారు కేఎల్ఆర్.

# జాతీయ కరాటే లెవెల్ ఛాంపియన్ విన్నర్ విగ్నేష్

**చారకొండ గ్రామం విద్యార్థి**

**అక్షరవిజేత,చారకొండ:** 35వ జాతీయ లెవెల్ కరాటే ఛాంపియన్ అండర్ 12-14 ఛాంపియన్ విన్నర్ గా విగ్నేష్. సోమవారం చారకొండ మండలానికి చెందిన చారకొండ విగ్నేష్ తండ్రి జంగయ్య తండ్రి జంగయ్య,హైదరాబాదులోని కర్మన్ ఘట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు.విన్నర్ గా గెలుపొందిన విగ్నేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,స్వగ్రాంలోని బంధుమిత్రులు అభినందించారు.



# అనుభంధానికి ప్రతీక రక్షా బంధన్

**- అర్బన్ ఎమ్మెల్యే**



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** అక్క, చెల్లీ, సోదరుల అనుభంధానికి ప్రతీక రక్షా బంధన్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. రాఖీ పండగ సందర్భంగా సోమవారం నగరంలోని ఓం శాంతి బ్రహ్మకుమారి ఆర్గనైజషన్, తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని పండగ కేవలం భారత దేశంలో సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట జరుపుకునే పండుగ రాఖీ అని, ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి భారత దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖీ అని, ఈ రాఖి అనేది అన్న-చెల్లికి, అక్క- తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే పిల్లలో సోదరాభావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనజ, సుజాత, ఓంశాంతి తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం అన్నపూర్ణ, అనూష, రజిని, ప్రశాంతి, సరస్వతి, సూకన్య అఖిల, ఉద్యోగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అంబరాన్నంటిన రక్షా బంధన్ వేడుకలు



**అక్షరవిజేత కోదాడ** పట్టణంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తోబుట్టువులు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. తమ సోదరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్దిల్లాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. పట్టణంలోని రావెళ్ళ కృష్ణారావు, హరీష్, నారయ్యలకు తమ అక్కయ్య బి విజయ రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు.

# బాల్కొండ ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి



**అక్షర విజేత, మోర్తాడు :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ఏర్గట్ల మండలాల మాజీ జెడ్పిటిసి ఏనుగందుల అమిత రాజా పూర్ణనందం మండల కేంద్రమైన వేల్పూర్ లోని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహంలో రాఖి కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గత పది సంవత్సరాలలో మాదిరిగానే ఈసారి మోర్తాడ్, ఏర్గట్ల, మండలాల అభివృద్ధి కొరకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గతంలో మాదిరిగా పూర్తి అభివృద్ధికి సహకరించాలని మాజీ జెడ్పిటిసి కోరారు.

# రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

**మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:** రాష్ట్రంలో ప్రస్తుతం రైతు రుణమాఫీ 2024 కు సంబంధించి మర్కుక్ మండలంలో మూడు విడతల్లో రైతుల ఖాతాలో నిధులు జమ కావ బడినవి అని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి రుణమాఫీ విషయం గురించి మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాలు అనగా బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్ లో తప్పులు ఉన్నవి, పాస్ బుక్ నెంబర్ లు సరిగా లేనివి, బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేరు తో ఆధార్ లో ఉన్న పేరుతో సరిపోని ఖాతాల వంటి కారణాలవల్ల కొంతమంది రైతులకు రుణలు ఖాతాల్లో జమకాబడలేదు అని వివరించారు. రైతుల విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో, మర్కుక్ రైతువేదిక లో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల నుండి విజ్ఞప్తులను మరియు ఫిర్యాదులను తీసుకోవడం జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు. మండల రైతులు రెండు లక్షల రుణాలు ఉన్న వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రెండు లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రెండు లక్షలు పోగా మిగతా రుణం తిరిగి చెల్లించడానికి చాలామంది రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ రైతులకు సంబంధించి ప్రభుత్వం నుండి రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఆదేశాలు వెలువడతాయని అన్నారు. అప్పటివరకు రైతులు వేచి చూడాలని రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విజ్ఞప్తులు సమస్యలు సందేహాలు ఉన్న మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. 12-12-2018 నుండి 09-12-2023

గడువు లోపు రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని జీవో నెంబర్ 567 ప్రకారం

రైతులకు రుణమాఫీ అందుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విజ్ఞప్తుల విభాగాన్ని సందర్శించి తమ ఫిర్యాదులను అందించాలని రైతులను కోరారు.

# గిరిజన తండాలలో ఘనంగా తీజ్ పండుగ

**ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది**

**9 రోజులు ఉప్పు కారం లేని భోజనం తినాలి**

**శ్రావణ మాసంలో గుండెపుడి తండాలో**

**తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు**



**అక్షర విజేత మరిపెడ:-** ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో కఠోర నియమాలు, డప్పుల మోతలు, కేరింతలు, ఆటపాటలు, నృత్యాలు, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధాలు, బావామరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి. తొమ్మిది రోజుల పాటు వేడుకలు జరుగుతాయి, ఈ పండుగ 'బతుకమ్మ'ను పోలి ఉంటుంది. గోధుమ మొక్కలను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఉత్సవాలను పెళ్లి కాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వీరికి తండా పెద్దలు, సోదరులు సహకరిస్తారు. వర్షాకాలం ఎర్రని ఆరుద్ర పురుగు వచ్చే సమయానికి పండుగ జరుపుతారు. గోధుమ మొలకలను 'తీజ్' గా పిలుస్తారు. బతుకమ్మను పూలతో అలంకరించినట్లే గోధుమలను నానబెట్టి తీజ్ మొలకలను పూజించడం ఆనవాయితీ.తొమ్మిది రోజుల పాటు

వరి నాట్లు వేయడం పూర్తి కాగానే తండా పెద్ద అనుమతి తీసుకొని ఆడపిల్లలు పండుగకు సన్నాహాలు చేసుకుంటారు. ఇంటింటికీ వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్లి గోధుమలు, శనగలు, ఇతర సామగ్రి తెచ్చుకుంటారు. గోధుమలను నానబెట్టడానికి దుస్సేరు తీగలతో బుట్టలను అల్లుతారు. పుట్ట మట్టిని తెచ్చి అందులో మేక ఎరువు కలుపుతారు. మెదట తండా నాయకుడి చేత ఎరువు కలిపి మట్టిని పోయించి గోధుమలను చల్లిస్తారు. తండాలో పాడి పంటలు పచ్చగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సీత్లా మేరమా మాతతో పాటు, తిరుపతి బాలాజీ, హాథీరాం బాలాజీ, వేములవాడ రాజన్న, తుల్జా భవానీని కొలుస్తారు. తండాలను ఒక్కొక్క దేవత ఒక్కొక్క రకంగా కాపాడుతుందని నమ్ముతారు.తొమ్మిది రోజులు బుట్టలో నీళ్లు పోస్తారు. గోధుమలను నానబెట్టాక రేగు ముళ్లు గుచ్చుతారు. ఈ సమయంలో వరసకు బావ అయ్యేవారు వాటిని కదిలిస్తారు. అయినా ఆడపిల్లలు సహనంతో ఉంటారు. గోధుమలు మంచిగా మొలకెత్తితే పంటలు బాగా పండుతాయని తండా పెద్దలు భావిస్తారు. ఏడో రోజు 'ఢమోళి' జరుపుతారు. చుర్మోను (రొట్టెలను బెల్లంతో కలిపి చేసే ముద్ద) మేరామా భవానికి సమర్పిస్తారు. జంతువులను బలి ఇస్తారు. దీన్నే 'అకాడో' అంటారు. బలి ఇచ్చిన మేక మాంసాన్ని ప్రతి ఇంటికి పంపిస్తారు. తీజ్ వద్ద ఆటపాటలతో ఆనందంగా గడుపుతారు.

ఈ తీజ్ పండుగ కఠిన

ఎనిమిదో రోజున మట్టితో చేసిన ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను పూజించి వాటికి పెళ్లి చేస్తారు. తమను డోక్రీలుగా ఊహించుకొని, పెళ్లి అయితే పుట్టిల్లు వదిలివెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. సోదరులు ఓదార్చుతారు. తొమ్మిదో రోజున తీజ్ నిమర్జనానికి బంధుమిత్రులను ఆహ్వానించి వేడుకలు జరుపుతారు. తండా నాయక్ బుట్టలను ఆడపిల్లలకు అందిస్తారు. అన్నదమ్ములు బుట్టనెత్తుకున్న ఆడపిల్లల ఆశీర్వాదం తీసుకుంటారు. (ఇది రాఖీ పండుగను పోలి ఉంటుంది). తరువాత నిమజ్జనానికి బయలుదేరుతారు. ఇది అద్భుత సన్నివేశం.ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్‌ను ప్రభుత్వం అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు ఈ తీజ్ పండగ కార్యక్రమంలో తండ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తండా గ్రామ పెద్దలు పెద్దపులి శ్రీను మాజీ ఎంపిటిసి వీరన్న పెద్దపులి వెంకన్న సోమన్న వెంకన్న నరేష్ నాగరాజు యూత్ నాయకులు పెద్దపులి కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**అక్షర విజేత, మోర్తాడు :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని జాతీయ రహదారి పక్కనే గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల మోర్తాడ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు డి. దశరథ్, ఉపాధ్యక్షులు బాబురావు, కార్యదర్శి న్యాయవాది మామిడి రాజేశ్వర్, మామిడి గంగాధర్ లు మాట్లాడుతూ, బహుజన ప్రజలను ఏకం చేసి, గేరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసి, నవాబుల నిరంకుశ పాలనపై పోరాడి బహుజన రాజ్యాన్ని ఏర్పాటుచేసిన



ఏకైక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వారు కొనియాడారు.

# ఢిల్లీ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్

మాట ముచ్చటసహా కప్పం కూడా చెల్లించినట్లున్నడు

అందుకే అవినీతి కేసులన్నీ అటకెక్కించేశారు

మంచి ముహుర్తం చూసుకుని బీఆర్ఎస్ ను విలీనం చేసుకోవడమే తరువాయి

రుణమాఫీపై చిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయండి

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



అక్షర విజేత,కరీంనగర్:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. “ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చెల్లించాల్సిన కప్పం కట్టేసిండు. అందుకే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ సహా కేసీఆర్ కుటుంబంపైనున్న అవినీతి కేసులన్నింటినీ అటకెక్కించారు. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తానన్న వాళ్లు ఇప్పుడు సైలెంట్ అయ్యిర్రు” అని పేర్కొన్నారు. విలీనంపై కాంగ్రెస్ తో కేసీఆర్ మాట ముచ్చట కూడా పూర్తి చేసినట్లు సమాచారముందని, ఇగ మంచి ముహూర్తం చూసుకుని విలీనం కావడమే తరువాయి అని వ్యాఖ్యానించారు. సోమవారం కరీంనగర్ లోని తన నివాసం వద్ద బండి సంజయ్ కుమార్ తన నివాసంలో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొని హిందూ బంధువులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో, వీడియో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు వారితో కలిసి కేట్ కట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అక్కా చెల్లెళ్లందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు. నేను మీకు రక్షా... మీరు నాకు రక్షా... మనం దేశానికి రక్షా అని చాటి చెప్పే గొప్ప పండుగ. పురాణ కాలం నుండి అనాదిగా వస్తున్న ఆచారం.. అందరూ సుఖ:సంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని, సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం. ఫోటో జర్నలిస్టులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో చెబుతుంది. లక్ష అక్షరాల సారాంశాన్ని ఒకే ఒక్క ‘చిత్రం’ ఆవిష్కరిస్తుంది. దేశంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో జర్నలిస్ట్ నిరంతర శ్రామికుడు. ఎన్నో శారీరక, భౌతిక దాడులు, మానసిక ఒత్తిళ్లను తట్టుకుని ఎంతో శ్రమకోర్చి తీసిన ఫోటోలను ప్రపంచానికి చూపించే ఫోటో జర్నలిస్టు సేవలు నిజంగా మరువలేనివని. కరోనా సమయంలో ఫోటో జర్నలిస్టులు పడ్డ కష్టం, చేసిన సేవ ఇంకా నా కళ్ల ముందుంది. అట్లాగే పాలకులతోపాటు రాజకీయ నాయకులు చేస్తున్న మంచి చెడులను సైతం కెమెరాలో బంధిస్తూ ప్రజల ముందుంచడంలో ఫోటో, వీడియో జర్నలిస్టులు ముందున్నరు.. ఈ సందర్భంగా నేనొకటి చెప్పదల్చుకున్నా... ప్రజల కోసం పనిచేస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల బాధల వర్ణణాతీతం. ఉండటానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించుకోలేక, చాలీ చాలని జీతాలు నెట్టుకొస్తున్నరు. కొద్దిమంది మినహా చాలా మీడియా సంస్థల యాజమాన్యాలు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నాయి. వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా... రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి, వాస్తవానికి పొంతనే లేదు. సోనియాగాంధీ పుట్టిన రోజునాడు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొందరికే మాఫీ చేశారు. 40 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పి రూ.17 వేలు కోట్లు మాత్రమే ఖర్చు చేసి సోనియాగాంధీనే మోసం చేసిన ఘనులు. రైతు భరోసా, విద్యా భరోసా, మహాలక్ష్మి వంటి 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. ఇవన్నీ అడుగుతుంటే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమంటూ.. డ్రామాలాడుతున్నరు. విలీనం అంశం గంగలో కలవనీయండి. వాటితో ప్రజలకు ఒరిగిదేముంది? ఆ మాటకొస్తే కేసీఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టేసినట్లు సమాచారముంది. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను అటకెక్కించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసి జైల్లో వేస్తామని ప్రగల్భాలు పలికినోళ్లు సైలెంట్ అయ్యారు. ప్రతిఫలంగా కాంగ్రెస్ తో బీఆర్ఎస్ విలీనంపైనా కేసీఆర్ మాట ముచ్చట కూడా పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. ఇగ మంచి ముహూర్తం చూసుకుని కాంగ్రెస్ లో బీఆర్ఎస్ ను విలీనం చేయడమే తరువాయి. అవినీతి, కుటుంబ పాలన విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ జోడీ పార్టీలే. అందుకే రెండు పార్టీలు ఒక్కటైతున్నయ్. బీఆర్ఎస్ ను వీలీనం చేసుకోవాల్సిన ఖర్మ, అవసరం బీజేపీకి లేదు. ఆ పార్టీని విలీనం చేసుకుంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేది కూడా లేదు. ఆ అవసరం కాంగ్రెస్ కే ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ లో అందరూ సీఎం కావాలనుకునే వాళ్లే. ఎవరు ఎప్పుడు హ్యాండిస్తారో తెల్వదు. అందుకే అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నరు. విలీనం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అవినీతి, కుటుంబ పాలనకు బీజేపీ దూరం. బీఆర్ఎస్ ను బీజేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదు..కాంగ్రెస్ పార్టీ ప్రజల గురించి పట్టించుకోవడం మానేసింది. పాలనను గాలి కొదిలేసింది. అడిగితే తప్ప స్పందించడం లేదు. కరీంనగర్ జిల్లాలో సాగునీరు వదలాలని ప్రజలు కోరుతున్నారు. సాగు, తాగు నీటికి ఇబ్బంది లేకుండా వెంటనే రివ్యూ పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా అని అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందించేల కృషి చేస్తా

-తాహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.సత్యనారాయణకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ అవార్డు మోర్తాడ్ తాహసిల్దార్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ అవార్డు మోర్తాడ్ మండల తాహసిల్దార్ ఎన్. సత్యనారాయణ కు మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మోర్తాడ్ మండలకిసాన్ కేత్ అధ్యక్షులు, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్, పాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తిమ్మాపూర్ కుంట శీను, గాండ్లపెట్ శీను, సుంకేట్ రాజేష్, ధర్మోరా దేవేందర్, దోన్ పాల్ రవి, దొనకల్ గడ్డం అనిల్ రెడ్డి, వడ్డాట్ నవీన్, ఉత్తమ అవార్డు అందుకున్న మోర్తాడ్ తాహసిల్దార్ ఎన్.సత్యనారాయణను రెవెన్యూ కార్యాలయంలో మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండల నాయకులు, మండల ప్రజల సహకారంతో ఉత్తమ అవార్డు లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ,అభివృద్ధి పథకాలను, రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ప్రతి ఒక కుటుంబానికి, ప్రతి ఒక్కరికి అందించేలా మరింత కృషి చేస్తానన్నారు. మండల ప్రజలు, నాయకులు అన్ని విధాలుగా తమక సహాయ సహకారాలు అందిస్తే అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వానికి, నాయకులకు,మండల ప్రజలకు పేరు ప్రతిష్టలు లభిస్తాయన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ప్రతి ఒక్కరికి అందించేలా తాహసిల్దార్ ఎన్. సత్యనారాయణ చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, తాము అన్ని విధాలుగా సయ సహకారాలు అందిస్తామని మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలియజేసి, మోర్తాడ్ తాహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ కరాటే లెవెల్ ఛాంపియన్ విన్నర్ విగ్నేష్

చారకొండ గ్రామం విద్యార్థి

అక్షరవిజేత,చారకొండ:35వ జాతీయ లెవెల్ కరాటే ఛాంపియన్ అండర్ 12-14 ఛాంపియన్ విన్నర్ గా విగ్నేష్. సోమవారం చారకొండ మండలానికి చెందిన చారకొండ విగ్నేష్ తండ్రి జంగయ్య తండ్రి జంగయ్య,హైదరాబాదులోని కర్మన్ ఘట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు.విన్నర్ గా గెలుపొందిన విగ్నేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,స్వగ్రాంలోని బంధుమిత్రులు అభినందించారు.

## తిరుమలలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో, బందువులతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవిద్ దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకోవడం చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## సోదర భావంతో రక్షాబంధన్

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



అక్షర విజేత మహేశ్వరంరాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసామానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగను,అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ. దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పెద్ద చరిత్రనే ఉంది. ఈ పండుగను జరుపుకునే ఆచారం వెనుక ఆసక్తికరమైన అంశాలు తమ్ముడికి రాఖీ కట్టి రాఖి అన్న చెల్లెల అక్క తమ్ముళ్ల అనుబంధానికి రక్షా బంధన్ రాఖీ పండుగ ఎంతో ప్రాముఖ్యమైందని. ప్రతి ఒక్కరూ ఈ పండుగ జరుపుకుంటారు.

## మాజీ ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రాష్ట్ర మినరల్ వాటర్ సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మోర్తాడ్ పర్యటన సందర్భంగా సోమవారం మోర్తాడ్ మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజి లడ్డు గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజి గోపి, మాజీ సర్పంచ్ నంద%శీ% గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల కిసాన్ కేత్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్, కిసాన్, వడ్డాట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కు మోర్తాడ్ మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**అక్షర విజేత, మోర్తాడ్ :** నవాబుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలను సైతం అర్పించిన మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు నాసా గోని సర్దార్ సర్వాయి పాపన్న అని మోర్తాడ్ గ్రామ గౌడ కుల పెద్దలు, సంఘ సభ్యులు కొనియాడారు. బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నాసా గోని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి మోర్తాడ్ గౌడ సంఘం పెద్దలు, కుల సంఘ సభ్యులు పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ముందుగా గ్రామంలోని వీధిలో మోర్తాడ్ గౌడ సంఘం కుల పెద్దలు, సంఘ సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించి, బహుజన వీరుడు వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలువేసి, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. నవాబుల పాలనలో అణగారిన పీడిత ప్రజలను, కులమతాల అతీతంగా, అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి, గేరీల్లా సన్యాన్ని ఏర్పాటు చేసి, నవాబు నియంకృత పాలనకు వ్యతిరేకంగా పోరాడి బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి బహుజనుల వీరుడు, బహుజనుల చక్రవర్తి, బహుజనుల నాయకుడు నా సగొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చరిత్రలో నిల్చారని మోర్తాడ్ గౌడ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు విక్రమ్ గౌడ్, లింభాగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ భూమా గౌడ్, రవి గౌడ్, తాళ్లరాంపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్, చక్రధర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, జర్నలిస్ట్ సురేష్ గౌడ్, పద్మా గౌడ్, గౌడ సంఘం పెద్దలు, కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహికంగా జరుపుకునే అతిపెద్ద పండుగ శ్రీకృష్ణాష్టమి

### ఈ నెల 26 నుంచి 31 వరకు వేడుకలు

**అక్షరవిజేత కోదాడ** భారతదేశంలో కలియుగం ఆరంభంలో పూర్వీకులు శ్రీకృష్ణాష్టమి వేడుకలను సామూహికంగా అతిపెద్ద పండుగలా జరుపుకునేవారని ప్రబోధ సేవా సమితి స్థానిక అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో చైతన్య హైస్కూల్ దగ్గర, ఏవీఎన్ అపార్ట్ మెంట్ ఏరియాలో ఇంటింటికి తిరిగి ధర్మప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి స్థానిక అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి ఇంటి లోపల జరుపుకునే పండుగ కాదన్నారు. శక్తిగా, కాలముగా ఉన్న దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మ ప్రతిమను వీధిలో ఏర్పాటుచేసి సామూహికంగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. కాలక్రమంలో అధర్మాలు వృద్ధి చెంది ధర్మాలు బలహీనపడ్డాయన్నారు. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా ధర్మాల గురించి 100 గ్రంథాల రూపంలో ధర్మ శాస్త్రం మనకు అందుబాటులోకి రావడం మన అదృష్టమన్నారు. ఈ నెల 26 నుంచి 31 వరకు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన హుజూర్ నగర్ పట్టణంలో చైతన్య హైస్కూల్ దగ్గర శ్రీకృష్ణ ప్రతిమను ప్రతిష్టించడంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. భారతదేశంలోని పూర్వపు జ్ఞానులు (ఇందువులు) ఆచరించినట్లుగా జ్ఞానవంతంగా వేడుకలు నిర్వహించబడతాయన్నారు. 31వ తేదీన హుజూర్ నగర్ పట్టణంలో శ్రీకృష్ణ పరమాత్మ ప్రతిమను పల్లకీలో ఉంచి ఊరు ఎరిగింపు (ఊరేగింపు) ఉత్సవం నిర్వహిస్తామన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్ ఆన్ తదితర శతాధిక గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ధర్మ ప్రచారంలో ఉల్లి అరుణ, రంజాన్ బీ, బుద్దా వీరన్న పాల్గొన్నారు.



## వైద్య కళాశాల విద్యార్థినిపై హత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** కలకత్తా లో గల వైద్య కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్య కళాశాల విద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యక్క, మండల అధ్యక్షురాలు జమున, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ లు కేంద్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లో ప్రగతిశీల మహిళా సంఘం, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా, మండల, మహిళ నాయకులు నాయకులు, విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సర్వ సమాజం తలదించుకునేలా వైద్య కళాశాలలోజూనియర్ విద్యార్థినిని దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేయడం సంఘటన పట్ల ప్రతి ఒక్కరూ ఈ సంఘటనను ఖండించి, మొద్దు నిద్రలో ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, పశ్చిమబెంగాల్లోని రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని, అత్యాచారం హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించే వరకు ప్రతి ఒక్కరు బాధితురాలు పక్షాన నిలబడి పోరాటాలు చేయాలన్నారు. వైద్య కళాశాలలో సెమినార్ హాల్లో అత్యాచారం జరుగుతుంటే, కళాశాలలో ఎవరికి తెలియనట్లు వివరించడం, ప్రిన్సిపల్ వ్యవహారం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ సంఘటనను కేంద్రం, మర్చిపోయిన రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప, విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కట్టంగా శిక్షించాల్సింది పోయి, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదని వారన్నారు. ఎక్కడికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని వెంటనే దుండగులను కఠినంగా శిక్షించి, మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండ చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మంద కృష్ణ మాదిగను కలిసిన ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ

**అక్షర విజేత గజ్వేల్**మూడు దశాబ్దాల రాజీలేని సుదీర్ఘ ఉద్యమంతో ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన మాన్య మందకృష్ణ మాదిగ ను ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు మరియు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ, ఎం ఈ ఎఫ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరపల్లి నాగభూషణం, గజ్వేల్ మండల ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మని దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ఐజ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన అఖిలపక్ష కమిటీ నాయకులు



**అక్షర విజేత అయిజ** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ ను అఖిలపక్ష కమిటీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా 11 గంటల వరకు మెడికల్ ఆఫీసర్ రాలేదు. హాస్పిటల్లో అనేకమైన సమస్యలు ఉన్నావని అక్కడున్న రోగులు తెలిపారు. అలాగే అక్కడున్న సిబ్బంది కూడా ఇక్కడ చాలా సిబ్బంది కొరత ఉందని తెలిపారు.

హాస్పటల్లో ప్రధానమైన సమస్యలు 30 పడకల ఆసుపత్రి సత్వరమే వినియోగంలోకి తీసుకురావాలి. మండలంలో 10 సబ్ సెంటర్లు ఉండగా 3 సబ్ సెంటర్లకు సిబ్బంది కొరత ఉన్నది.హాస్పటల్లో నీటి కొరత. హాస్పటల్లో కరెంటు కొరత నలుగురు స్టాఫ్ నర్సులు అవసరము ఉన్నా ప్రస్తుతం ఒకరే ఉన్నారు. హాస్పిటల్ ఆవరణమంతా అపరిశుభ్రంగా ఉంది. కంపచెట్లు తొలగించాలి. వీటన్నిటిని సత్వరమే ప్రభుత్వం అమలు పరచకపోతే ప్రజల పక్షనా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో కేశ వేణు పుట్టిన రోజు వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర పార్టి అధ్యక్షుడు కేశవ వేణు జన్మదిన వేడుకలు ఓబిసి అధ్యక్షుడు బాసోల్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టిలో కేశవేణు ఉన్నత పదవులు పొందాలని, రాజకీయాల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, మాజీ జెడ్పిటిసి బుజ్జి, మైనార్టీ సెల్ రాబిన్ సింగ్, సయాజి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులుగా విజయం సాధించిన వల్లకాటి రాజ్ కుమార్

**అక్షరవిజేత,పాపన్నపేట**తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా వల్లకాటి రాజ్ కుమార్ 13వేల 533 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాజ్ కుమార్ విజయం పట్ల అఖిల భారత యునైటెడ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు నేత,పాడెపు నారాయణ, బొద్దుల కృష్ణ,బొద్దుల సంతోష్,ఎర్రోళ్ల విశ్వనాథం, ఆయా మండలాల అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేసి మన సంఘానికున్న ఐక్యతను చాటుకోవాలన్నారు.గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్క పద్మశాలీలకు కృతజ్ఞతలు తెలిపారు.



అక్షర విజేత

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

-ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ను ధరించాలని ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ దరించడంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హేల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు.

# తంగలాన్ ఈనాటి ఉద్యమకారులకు దిక్సూచి

**అక్షర విజేత ఖమ్మం** :-పనికి తగిన కూలి ఇమ్మంటాడు, శూద్రులకు సమానంగా భూములు ఉండాలంటాడు .ఈ తరతరాల బానిసత్వం వద్దు అంటాడుబతకడానికి ప్రాణాలను సైతం లెక్కచేయద్దు అంటారు ప్రాణాలు లెక్క చేయనోడు బానిసగా ఉండలేడు కదా కులవర్ణ వ్యవస్థలను ప్రశ్నిస్తాడు వెట్టి చాకిరీ వద్దు అంటాడురాజ్యాధికారం కావాలంటాడు ఇవన్నీ జనం



పాటిస్తే ఇవన్నీ పోతే రేపంటూ అగ్రవర్ణాల వాళ్లకు బానిసల మిగలరు కాబట్టి తంగలాన్ నచ్చడు తిరుపతి వెంకన్న లాంటి దేవుళ్ళను ప్రతిష్టించి పూజలు మొదలు పెట్టింది కూడా శూద్రులు అంటాడుపెళ్ళాం కూడా మొగుణ్ణి అరేయ్ తురేయ్ అనొచ్చు అంటాడు శూద్ర స్త్రీ కూడా గౌరవంగా బతకాలి అంటాడుఆఖరిగా ఈ భూమి,ఈ సంపద ఈ దేశ సంపద, వారసత్వం దాన్ని కుల్లగొట్టకండి అంటాడు.అందుకే ఒక వాట్సాప్యూనివర్సిటీ కి నచ్చదుఒక ఉగ్ర సంస్థకు నచ్చదు. ఆ సంస్థకు చెందిన పార్టీకి నచ్చదు అందుకే ఈ విష ప్రచారం. తంగలన్ ఈనాటి విప్లవాత్మక చిత్రం ??

# చారకొండ ఎస్సైగా వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**అక్షరవిజేత,చారకొండ:**చారకొండ మండలం నూతన ఎస్సైగా సోమవారం వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాజశేఖర్ సెలవులపై వెళ్లడంతో,జిల్లా హెడ్ క్వార్టర్లు నుంచి వెంకట్ రెడ్డి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే, చట్టం ప్రకారం చర్య తీసుకుంటామని,కనుక ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.




# ఉత్తమ అవార్డు అందుకున్న విద్యుత్ ఏఈ సత్య ప్రసాద్

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల విద్యుత్ అధికారి ఏఈ సత్యప్రసాద్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్లో జరిగిన ఉత్తమ అవార్డుల పురస్కారం కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఏఈ సత్య ప్రసాద్ ఉత్తమ అవార్డు అందుకోడం జరిగిందని తెలిపారు. మోర్తాడ్ మండలంలో విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరి సహకారంతో ఈ ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగిందని మోర్తాడ్ మండల విద్యుత్ ఏఈ సత్యప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కృషి చేయడం, విద్యుత్ కోతలు లేకుండా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే వెంటనే మ రమత్తులు చేయించి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తూ సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే నిజాంబాద్ జిల్లా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించడంలో మూడో స్థానంలో నిలిచిందని, జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖల అధికారుల కృషి ఫలితం మేనని ఆయన



కొనియాడా. తనకు అవార్డు రావడం పట్ల, తోటి అధికారులకు, సహకరించిన సిబ్బందికి, మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మరింత అదనపు విద్యుత్ పట్ల విధులు నిర్వహిస్తూ మరింత కృషి కృషి చేస్తామన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న మోర్తాడ్ మండల విద్యుత్ ఏఈ సత్యప్రసాద్ను తోటి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సైతం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలిసుల తీరును నిరసిస్తు న్యాయవాదుల ఆందోళన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై పోలీసుల భౌతిక దాడులు పెరిగిపోవడానికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన తెలిపారు. సోమవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశం ఆనంతరం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల దుశ్చర్యల మూలంగా పోలీసు వ్యవస్థ అపఖ్యాతి పాలవుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కూకట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు సంతోష్ ను అకారణంగా తెల్లవారుజామున ఇంటినుండి తీసుకువెళ్లిన తీరు సభ్యసమాజానికి తలవంపులు తెచ్చిందని అన్నారు. చట్ట ప్రకారం విధులు నిర్వహించాల్సి పోలీసులు చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడడం క్షమించరాని క్రిమినల్ చర్యలని పేర్కొన్నారు. బోరుబండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జమాల్ ను ఉద్యోగం నుండి తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై పోలీసు దాడులపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని జగన్ అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం త్వరితగతిన రూపొందించి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్ రెడ్డి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వసంత్ రావు కోశాధికారి, దీపక్ లైబ్రరీ కార్యదర్శి, పిల్లి శ్రీకాంత్ న్యాయవాదులు మానిక్ రాజు, రవీందర్, భిక్షపతి, బిట్ల రవి, ?ఆశ నారాయణ, విశ్వక్ సేన్, రాజ్ భానుచందర్, ?గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# దళితవాడలో వియ్యం అందిన బ్రాహ్మణుడు.

ఇద్దరి మిత్రుల కథ, గోరా -జాషువా

**అక్షర విజేత ఖమ్మం:**-కులతత్వాన్ని ఖండించడమే కాకుండా స్వార్ధపరులైన బ్రాహ్మణీయ మనువాదులు సృష్టించిన కుల భావజాలం అఖండ భారత జాతిని విచ్చిన్నం చేసే ఒక అసహజ ప్రధానమని నిరూపించిన తెలుగు బ్రాహ్మణ కుటుంబం గో రా గారిది.గోరా( గోపరాజురామచంద్రరావు ) గారు భారత నాస్తిక సమాజంలో తొలితరం వారు. తను స్వతంత్ర పోరాటంలో పాల్గొనక ముందే చిన్న వయసులోనే నాస్తిక ప్రచార సభలకు హాజరవుతూ దేవుడి ఉనికిని ప్రశ్నించిన యువ నాస్తికునిగా అందరినీ ఆశ్చర్యపరిచిన గో రా తన చివరి మజిలీ వరకు నాస్తికునిగానే జీవించారు. గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహ ఆందోళనలో పాల్గొన్నందుకు నాస్తికుడైన గోరా గారిని కవి సామ్రాట్ గుర్రం జాషువా గారిని బ్రిటిష్ ప్రభుత్వం జైల్లో వేసింది. ఆ రోజుల్లో కుల జాఢ్యం పై అక్షర పెనుమంటై మండుతున్నజాషువా, మూఢనమ్మకాల్లో మునిగి విచక్షణ కోల్పోతున్న సమాజాన్ని మేల్కొల్పే సామాజిక ఉద్యమకారుడైన గోరా వీరిద్దరూ ఆదేళ్లలోనే స్నేహితులయ్యారు. జాషువా గారి కుమార్తె హేమలతకు లవణం గారితో వివాహం జరిపించారు మిత్రులు ఇద్దరూ. లవణం హేమలత దంపతులు సంస్కార్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పని చేశారు. భర్త మరణానంతరం కూడా హేమలత గారు సంస్కార సంస్థను నడిపారు 1996లో కోస్తాంధ్రను కుదిపేసిన తుఫాను



వలన ఇం డ్లు కోల్పోయిన బాధితులకు కోనసీమ తీర ప్రాంతంలో హేమలత గారు తమ సంస్థ ద్వారా పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చారు. సామాజిక చైతన్యంతో అభ్యుదయ పదంలో నడిచిన గోరా గారు స్వతంత్ర పోరాట సమయంలో పుట్టిన తన రెండో కుమారునికి సమరం అని పేరు పెట్టి తన అభ్యుదయ నిబంధన చాటుకున్నారు. గోరా వారి చిన్న కుమారుడైన డాక్టర్ సమరం గారు నేడు 80 ఏళ్ల వయసులో కూడా స్వయంగా లైంగిక వ్యాధులను మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు.

కులాంతర వివాహాలకు తన ఇంటి బిడ్డలతో ముందుకు వచ్చి, బ్రాహ్మణయ్య హిందూ కుల ధర్మానికి ఓ 80 ఏళ్ల నాడు సవాల్ గా నిలబడిన అభ్యుదయ బ్రాహ్మణుడు గోరా గారు. కులతత్వం అత్యంత ప్రమాదకరంగా ఒక విషయం లా సమాజమంతా విస్తరిస్తూ, వెర్రి తల లేస్తున్న ఈ కాలంలో కులగజ్జి తో కుత కుత లాడుతున్న ఈ కాలంలో ఆనాటి కులదు రాచారాన్ని నిలబెట్టి తన్నిన గోరా గారిని గుర్తు చేసుకోవడం ఎంతో సమంజసం.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో రాఖీ వేడుకలు

**అక్షర విజేత నేలకొండపల్లి** ఖమ్మం : రాఖీ పౌర్ణమి వేడుకలు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలువురు మహిళలు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాఖీ వేడుకల్లోనూ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాఖీ వేడుక జరుపుకుంటున్న సోదరసోదరిమనులకు పండుగా శుభాకాంక్షలు తెలిపారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# మరుగుదొడ్ల బిల్లులు వాడుకున్న తాజా మాజీ ప్రజాప్రతినిధులు

**-విచారణ జరిపిన భీంగల్ ఎంపీఓ జావేద్**

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవక్కపేట్ గ్రామంలో సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ జే .సునీత లు కలసి గ్రామపంచాయతీ మరుగుదొడ్ల నిధులను బ్యాంకు నుండి.1.60 వేల రూపాయలు చెక్కు ద్వారా డ్రా చేసి సొంత ఖర్చులకు వాడుకొని అవినీతికి పాల్పడడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో 13 మంది మరుగుదొడ్లు నిర్మించుకొని బిల్లులు రాలేవని లబ్ధిదారు లు సర్పంచ్, ఉప సర్పంచ్ ని అడిగితే ఇంకా బిల్లులు రాలేవని కానీ వారి పదవి కాలం ముగిసే ఒక రోజు ముందే బిల్లులు లేపుకొని మరుగుదొడ్ల నిధులను వాడుకొని బిల్లులు ఇంకా రాలేవని అబద్ధం చెప్పడం జరిగిందని బాధితులు తెలిపారు. తీరా బాధితులు అడిగితే ఈగ ఇస్తాం, ఆగా ఇస్తాం అంటూ కాలం గడుపుతూ వచ్చారు. బాధితులు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ను కలిసి ఎంపీడీవో సంతోష్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. విచారణ కోసం ఎంపీడీవో ఆదేశాను ప్రకారం సోమవారం రోజున ఎంపీఓ సయ్యద్ జావిద్ దేవక్కపేట్ గ్రామానికి వచ్చి సర్పంచ్ ఉప సర్పంచ్ లను కలిసి విచారణ జరిపి బాధితులకు రెండు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చేయాలని తెలుపడం జరిగింది. లేదంటే అవినీతి చేసిన వారిపై చట్టపరమైన కేసులు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13 మంది బాధితులు, మండల జనరల్ సెక్రెటరీ రవి, గ్రామ అధ్యక్షుడు తిరుపతి, నరసయ్య, సెక్రటరీ శ్రావణ్, బానోతు రవి, అజయ్, మోహన్, వడ్ల శంకర్, దశరథ్, లక్ష్మణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూలు పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూలు పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హాజరై మహిళలకు మరియు పురుషులకు రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు . అనంతరం పురహితులు చే వేదమంత్రాల ఉచ్చరణతో పురుషులకు నూతన జంజదారణ నిర్వహించారు . ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో డివిజన్ల వారీగా ఈ కార్యక్రమాన్ని కుల బంధువులు చేపట్టాలని నిర్ణయించారు . అందరం ఇలా వేడుక చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు ఉద్యోగ విభాగ అధ్యక్షులు రచ్చ శ్రీను , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీను , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్స సత్యనారాయణ , యువజన అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , గుడ్ల వీరభద్రమ్, పారుపల్లి సత్యనారాయణ , మహిళా విభాగం అధ్యక్షరాలు గడ్డం సునీత , కార్యదర్శి సంధ్య రాణి , ఉమ , లక్ష్మీ , కమర్ధపు గోపాల్ రావు , పంతంగి అశోక్ , గుర్రం కవి , బండారు చిన్న కనకయ్య , రమణ , యలగందుల సత్యనారాయణ , డి.శ్రీను , జివిఆర్ తదితరులు పాల్గొన్నారు .



# ఆనందోత్సాహాలతో రక్షాబంధన్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** రక్షాబంధన్ వేడుకలను నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ముల ఆత్మీయ బంధానికి ప్రతీక అయిన ఈ పండుగను అత్యంత ప్రేమానురాగాలతో జరుపుకున్నారు. దూరప్రాంతాల్లో ఉంటున్న వారు ఈసారి తమ పుట్టింటికి వెళ్లి రాఖీలను కట్టారు. సెల్ ఫోన్ ద్వారా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరికొంత మంది అన్నదమ్ముళ్లకు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అంటూ అక్కా చెల్లెళ్లు అన్నదమ్ముల ఆశీర్వాదం పొందారు. ప్రతీ యేడు దుస్తులు, నగలు కానుకగా ఇచ్చే సోదరులు ఈసారి కూడా సోదరిమణులకు బహుమతులు అందజేశారు. అక్కాచెల్లెళ్ల ఆప్యాయతను రాఖీ పండుగ ద్వారా ఒకరికొకరు పంచుకున్నారు. అనురాగానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగ. అన్నా చెల్లెలు అక్కాతమ్ముళ్ల అనురాగానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలు సోమవారం నగర ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

ఆలయాల్లోతిరు కల్యాణం...

నగరంలోని బ్రహ్మపురి చక్రంగుడిలో శ్రావణపౌర్ణమ పురస్కరించుకొని ఆండాళ్, లక్ష్మి సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి కల్యాణం నిర్వహించారు. హయగ్రీవస్వామి జన్మదినం సందర్భంగా అభిషేకం, ఉపనిషత్తుల పారాయణం, ప్రత్యేక పూజలను అర్చకుడు హయగ్రీవాచారి అధ్వర్యంలో నిర్వహించారు. గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రంలో శ్రావణ పౌర్ణమి సోమవారం సందర్భంగా గణపతి, చండీహెూమాన్ని నిర్వహించారు. ఆలయంలో కొలువై ఉన్న సదాశివస్వామికి బిల్వపత్ర అభిషేకం, అష్టోత్తర పూజలు చేశారు.



సామూహిక సత్యనారాయణ వ్రతాలు...

నగరంలోని సత్యనారాయణ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు బాల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ శ్రావణ పౌర్ణమి చాలా విశేషమైనది అని అన్నారు. ఈ రోజు సత్యనారాయణునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయని తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాఖీలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామికి అర్చన, హారతి, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రన్న ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు..

జెండా బాలాజీ ఆలయంలో...

నగరంలోని జెండా గల్లీలో గల జెండా బాలాజీ ఆలయంలో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రసాద వితరణ భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గింజపల్లి వేణు, ఆలయ కమిటీ చైర్మన్ జాలిగం గోపాల్, ఆలయాల అర్చకులు నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్, ఆలయ ధర్మకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ను ధరించాలని ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ దరించడంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధన పాటించాలని అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు.

# హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాలతో సోమవారం 2వ టౌన్ ఎస్.హెచ్.ఓ యాసేర్ అర్ఫత్ హల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హేల్మెట్ రక్షణ కవచంలాంటిదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గద్వాల జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి



**అక్షర విజేత గద్వాల బ్యూరో** ఆరగిద్ద జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద, మల్దకల్ మండలంలో ఒకరు సోమవారం సాయంత్రం అకస్మికంగా పిడుగులు పడి మృతి చెందారు.పూర్తి వివరాలు ప్రకారం..ఆరగిద్ద గ్రామానికి చెందిన తలారి నల్లారెడ్డి తన వ్యవసాయ పొలంలో పని చేసుకుంటూ ఉండగా అకస్మాత్తుగా పిడుగు పడి అక్కడి అక్కడే మృతి చెందడం జరిగింది, మృతుడు దివ్యాంగుడు, వయస్సు 30 సంవత్సరాలు, బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.చిన్న వయస్సులొ అర్థాంతరంగా పిడిగుపడి మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

మల్దకల్ లో పిడుగు పడి బాలిక మృతి

మల్దకల్ మండల కేంద్రంలో సోమవారం ఉరుములు మెరుపులకు షాక్ తగిలి ఆదిలక్ష్మి (15)మృతి చెందింది. కర్నూలు జిల్లా నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందినబతుకు తెరువు కోసం ఇక్కడికి వలస వచ్చారు.మరొకరు షాక్ కలిగి స్పృహ తప్పి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

౧ జిల్లాలో అక్కడ బారి వర్షాలు

జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం గట్టు, మల్దకల్, అయిజ తదితర ప్రాంతాల్లో సాయంత్రం బారి వర్షాలు పడ్డాయి.వారం రోజుల నుంచి ఎండాకాలం లాగా విపరీతంగా ఉక్కపోతతో అల్లాడిని జిల్లా, సోమవారం సాయంత్రం అకస్మికంగా మేఘాలు కమ్ముకొని బారి వర్షాలు కురువడంతో కాస్త చల్లబడింది.బారి వర్షానికి.కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్

**అక్షర విజేత జోగులాంబ గద్వాల** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను సోమవారం హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు సురేష్ – అంజనీ దేవి దంపతులు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లకు 5 గ్రాముల బంగారు ముక్కెరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి పురేంద్ర కుమార్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి కి రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు

**అక్షర విజేత సిద్దిపేట**రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం బాలసదనం చిన్నారులతో సందడిగా మారింది. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలసదనం బాలికలు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కి రాఖీలు కట్టారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ప్రతి ఒక చిన్నారి రాఖీ కట్టగా జిల్లా కలెక్టర్ చాలా సంతోషించి ప్రతి ఒక చిన్నారికి స్వయంగా స్వీట్స్ తినిపించి అక్షింతలు వేసి ఎల్లప్పుడూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. వారితో కాసేపు సంభాషించి ఎలా చదువుకుంటున్నారు అని, రాఖీ పండుగ కార్యక్రమం లో ఏం కావాలని ఆప్యాయంగా పిల్లలను అడగగా ఐస్ క్రీమ్స్ కావాలని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ పిల్లలందరిని షాప్స్ కి తీసుకు వెళ్ళి వారికి నచ్చిన దుస్తులను తీసుకోవాలని, స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ పార్లర్లలో వారికి నచ్చిన ఐస్ క్రీమ్స్, స్వీట్స్ కొనివ్వాలని అందుకు అవసరమైన డబ్బులను నేను వ్యక్తిగతంగా ఇస్తానని జిల్లా సంక్షేమ అధికారి శారదకు సూచించారు. బాలసదనం విద్యార్థుల జీవితాలు ఎల్లప్పుడూ ఆనందం, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డికి, గ్రీవెన్స్ లో వివిధ శాఖల అధికారులకు చిన్నారులు రాఖీలు కట్టారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్ద శంకరంపేట్ భారతీయ



సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని మెదక్ జిల్లా ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ మనోజ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. రక్షాబంధన్ విశిష్టత గురించి వివరించారు.. సామాజిక సమరసత . కుటుంబ ప్రబోధన్ పర్యావరణం .. స్వదేశీ.. పౌరుల హక్కులు తదితర అంశాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. పాఠశాల అధ్యక్షులు జాదగారి గంగాధర్.. ప్రధాన ఆచార్యులు వీరప్ప. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు. రవి వర్మ . సతీష్ గౌడ్, మధు. శైలేష్. శ్రీకాంత్. అధిక సంఖ్యలో స్వయంసేవకులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో మైనర్ల పై దాడి

### చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**అక్షరవిజేత, మధిర** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామం ఎస్సీ కాలనీకి చెందినాపల్లెపోగు సిద్దు అనే యువకుడు గత వారం రోజులు గా గంజాయి సేవించిన మత్తులో చుట్టుపక్కల ఉన్న పిల్లలపై దాడి చేస్తున్నాడు. ఈ దాడిలో భాగంగా చిన్నపిల్లలయినా రాయపట్నం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ , పార్శపు తిమోతి, మంద రోశయ్య మైనర్లపై దాడికి పాల్పడ్డాడు. గంజాయి సేవించి మత్తులో చిన్నపిల్లల పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది గా బాధితుల తరపున మధిర పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన డి. సైదులు, జె. చిట్టిబాబు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చొరవ చూపాలి

### -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### -ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై దిశానిర్దేశం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో అర్హులైన రైతులందరికీ పంట రుణాల మాఫీ కింద లబ్ది చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, రుణమాఫీ జరగని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పాలనాధికారి అన్ని మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లతో వివిధ అంశాలపై సమీక్ష జరిపారు. పంట రుణాల మాఫీ, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2025 కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేసిన కలెక్టర్, ఇంకనూ ఎక్కడైనా వివిధ సాంకేతిక కారణాల వల్ల అర్హులైన వారికి రుణ మాఫీ జరగని పక్షంలో అందుకు గల కారణాలను పరిశీలించాలన్నారు. రుణమాఫీకి సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. పంట రుణమాఫీ విషయమై సంప్రదించే రైతుల పట్ల సానుకూల ధోరణితో వ్యవహరించాలని, ఎక్కడ కూడా అధికారులు స్పందించడం లేదని రైతుల నుండి ఫిర్యాదులు రాకూడదని అన్నారు. ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్య పరిష్కారానికి శాయశక్తులా కృషి చేయాలని హితవు పలికారు. కాగా, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ -2025 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి బీఎల్ఓ లు ఇంటింటి సర్వే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూపర్వైజర్లకు సూచించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 ఓటరు జాబితాకు ప్రకారంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈ మేరకు బీఎల్ఓ లకు పూర్తి అవగాహన కల్పిస్తూ శిక్షణ అందించాలన్నారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి వలస



వెళ్ళారా, మృతి చెందారా, పేర్లలో ఏమైనా తప్పులు ఉన్నాయా, ఫోటో స్పష్టంగా ఉందా అనే అంశాలను బీ.ఎల్.ఓలు పరిశీలించాలని, ఒకే ఇంట్లో ఆరుగురు అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సర్వే సందర్భంగా ప్రత్యేక పరిశీలన జరపాలన్నారు. ఎస్.ఎస్.ఆర్ - 2025 రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ ఓటరు జాబితా ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. రాష్ట్ర స్థాయి అధికారుల బృందం సైతం పరిశీలన కోసం వస్తుందని, సర్వేకు సంబంధించిన అన్ని వివరాలను సక్రమంగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్ణీత గడువుకు ముందే ఇంటింటి సర్వేను పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ప్రతి ఇంటికి సందర్శించిన తేదీని పొందుపరుస్తూ, ఎస్ఎస్ఆర్-2025 అని మార్కింగ్ చేయాలని ఆదేశించారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూడాలన్నారు. ఓటరు జాబితా సవరణ అంశాలపై ప్రతి బుధవారం ఈ.ఆర్.ఓలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై చర్చించాలని సూచించారు. కాగా, ధరణి పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అశోక్ చౌహాన్, ఆర్డీఓలు పాల్గొన్నారు.

## 35వ జాతీయ స్థాయి కరాటే మరియు కుంగ్ ఫూ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత గద్వాల** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 35వ జాతీయ స్థాయి కరాటే మరియు కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 హైదరాబాద్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన 22మంది గద్వాల విద్యార్థులను మాస్టర్ ఆర్పాట్ న గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి అభినందించారు. నిన్న హైదరాబాద్ లో జరిగిన 35వ నేషనల్ కరాటే అండ్ కుంఫు ఛాంపియన్షిప్ 2024 టోర్నమెంట్ కు డ్రాగన్ షూటోఖన్ కరాటే డు స్పోర్ట్స్ గద్వాల్ నుండి 22 మంది విద్యార్థులను తీసుకు వెళ్లిన గద్వాల్ షటోకన్ అర్బన్ ప్రెసిడెంట్ మాస్టర్ ఎండి అరఫత్, గద్వాల్ జిల్లా అడ్వైజర్ వెంకటేశ్వర్లు, టోర్నమెంట్లో విజయం సాధించిన విద్యార్థులు మొదటి స్థానంలో సాధించిన 13 మంది విద్యార్థులు, సెకండ్ ప్లేస్ లో 4 విద్యార్థులు, మూడవ స్థానంలో బహుమతులు సాధించిన 5గురు విద్యార్థులు, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు వరుణ్ సందేశ్, నరేష్, అక్షయ్, ఇందులో డాన్స్ చంపియన్షిప్ లో అండ్ గోల్డ్ మెడల్ సాధించిన విజయ్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విద్యార్థులను ఏకగ్రతతో మీ విజయాలు ఇలాగే ముందుకు సాగాలని ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని చెప్పి విద్యార్థులను అభినందించారు. ఈకార్యమంలో వెంకటేష్, కరాటే టోర్నమెంట్ లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఏడుపాయల్లో వైభవోపేతంగా వనదుర్గాదేవి పల్లఖి సేవ

**అక్షరవిజేత,పాపన్నపేట**తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ గర్భాలయంలో మూలవిరాట్- ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి పట్టువస్త్రాలు ను సమర్పించగా, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు, వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా మాజీ చైర్మన్ ఎస్ బాలాగౌడ్,ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయం నుండి రాజగోపురం మీదుగా అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయంతో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ,పార్థీవ శర్మ,మురళీ మనోహర చారీ,రాజశేఖర్,రామారావు,పవన్,నాగరాజు శర్మ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, లక్ష్మినారాయణ, నాయికోటి రవికుమార్, ప్రతాప్ రెడ్డి, రవి కుమార్, మహేశ్,నరేష్,సాయిబాబా,భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అర్హత గల రైతులందరికీ రుణ మాఫీ అవుతుంది

### డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి



**అక్షర విజేత: చిగురుమామిడి:** అర్హత గల రైతులందరికీ రుణమాఫీ అవుతుందని డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో మూడో విడత రైతు రుణమాఫీ పథకం కింద పలువురికి శుక్రవారం నుంచి నిధుల జమ అవుతున్నాయని,గురువారం పంద్రాగస్టు న సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా వైరా సభలో మూడో విడత రుణమాఫీను ప్రారంభించిన విషయం తెలిసిందేనని అన్నారు.అయితే, ఆ రోజు బ్యాంకులకు హాలీడే కావడంతో శుక్రవారం నుంచి నిధుల జమపై రైతులకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయన్నారుఆగస్టు 15 సెలవు రోజు కావడంతో మూడో విడత నిధులు జమ కాలేదు. శుక్రవారం నుంచి రైతుల అకౌంట్లలో జమ అవుతున్నాయని,రూ.2 లక్షలు దాటిన వారికి ఎప్పుడు చెల్లించాలనే దానిపై ఒకటి,రెండు రోజుల్లో పూర్తి స్పష్టత వస్తుందని డిసిసి అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉంటే.. అదనపు మొత్తాన్ని చెల్లించాకే రుణమాఫీ అమలు చేయాలని గవర్నమెంట్ తొలుత నిర్దేశించిందని,ఇందుకు సంబంధించి తాజా మార్గదర్శకాలు ఇంకా రావాల్సి ఉందనీ.గడువు నిర్దేశిస్తారా?రుణమాఫీపై జారీ అయిన జీవో 567లో కొన్ని ముఖ్యమైన పాయింట్లున్నాయన్నారు. ఏట్టకేలకు అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ అవుతుందని తెలిపారు. భారాస,భాజపా నేతలు అసత్య ప్రచారాలతో రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాటకు కట్టుబడి అమలు చేస్తున్న పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం చూసి విపక్షాలు తమ రాజకీయ మనుగడ కోసం పడుతున్న పాట్లను చూసి జాలి వేస్తుందని డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.

# పాపన్నపేటలో ఘనంగా పద్మశాలీల ధనస్సుల శోభాయాత్ర

### వైభవంగా ధనస్సుల ప్రదర్శన- భారీ ఊరేగింపు



**అక్షరవిజేత,పాపన్నపేట**మండల కేంద్రమైన పాపన్నపేటలో పవిత్ర రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ధనస్సులు(బానాల) ప్రదర్శన శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ధనస్సులు- బాణాలను అత్యంత సుందరంగా వివిధ రకాల మెరుపు కాగితాలతో అలంకరించారు. సోమవారం రాత్రి చేనేత సహకార సంఘం భవనం వద్ద బానాలకు వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్యాండ్ మేళాలు డప్పు చప్పుల మధ్య భారీ ఊరేగింపుతో బాణాలు,శివదనస్సులు ప్రదర్శిస్తూ పాపన్నపేట పురవీదుల గుండా శోభాయాత్ర స్థానిక శివాలయం చేరుకొని, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ధనస్సులను శివునికి సమర్పించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాణాల ప్రదర్శన ప్రతీయేటా శోభాయాత్ర నిర్వహిస్తారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ వంశస్తులైన పద్మశాలి సోదరులు సనాతన ధర్మాన్ని పాటిస్తూ వస్తున్నారు. స్నేహ బంధానికి రక్త బంధానికి ప్రతీకగా రామ లక్ష్మణులు తండ్రి మాట కోసం అడవుల్లోకి వెళ్లిన అన్న కోసం తమ్ముడు లక్ష్మణుడు అన్నను గురువుగా భావించి అన్న కష్టాల్లో పాలుపంచుకున్నారు. రామాయణ ఇతిహాస చరిత్ర ఆధారంగా రాముడు యొక్క కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటూ అన్న రాముడికి సేవ చేసిన గొప్ప తమ్ముడిగా, భక్తుడిగా లక్ష్మణుల చరిత్ర మిగిలిపోయింది. అన్నదమ్ముల స్నేహపూర్వక బంధానికి ప్రతీకగా పద్మశాలి సోదరులు రామలక్ష్మణుల యొక్క ధనస్సులను అందరూ ఆదర్శంగా కలిసికట్టుగా, రామలక్ష్మణుల వలె ఉండి ప్రతి విషయంలో విజయం సాధించుకోవాలని సంకేతాలు ఇస్తూ, ఇందులో భాగంగా ప్రతి ఏటా పాపన్నపేటలో పద్మశాలి సోదరులు ధనస్సుల ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలీలు తూర్పు నాగేశ్వర్, కోడుపాక శివశంకర్,పడిగే కృష్ణ, వళ్ళందేశి శ్రీనివాస్, తూర్పు రమేష్,శివకుమార్ వెంకటేశం,రంగయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, ప్రసాద్, రాజేష్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా చేపల చెరువులు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

### గీకురు రవీందర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి.



**అక్షర విజేత:చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు శిఖములో నీటి విస్తీర్ణం పరిధి (ఎఫ్టిఎల్ )లో అక్రమంగా చేపల చెరువులు నిర్మించారని, తక్షణమే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఫమేల సత్పతికి మాజీ జడ్పీటీసీ సభ్యులు, జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ ఫిర్యాదు చేశారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు నీటి విస్తీర్ణ పరిధిలో సర్వే నంబర్ 1907, 1927, 1928, 1940 భూములను కూనచ్చుల మహేందర్ లీజులకు తీసుకొని చేప పిల్లల పెంపకం చెరువులు నిర్మాణం చేశారని. కూనచుల మహేందర్ టెండర్ల లో వాడుతున్న అన్ని సర్వే నంబర్లు కూడా పూర్తిగా పెద్ద చెరువు నీటి విస్తీర్ణం ఎఫ్టీఎల్ పరిధిలో కలిగి ఉన్నయని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మానాలు చేపట్టి స్థానిక మత్స్య కార్మికులను అన్యాయం చేస్తున్నాడన్నారు.గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల సరఫరా పథకం టెండర్లలో పాల్గొని టెండర్లు దక్కించుకున్నాడన్నారు. ఈ చేపల చెరువు నిర్మాణము ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నాయని గతంలో అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ మత్స్యశాఖ అధికారులను,రెవెన్యూ అధికారులను,ఇరిగేషన్ అధికారులను తప్పు త్రోవ పట్టిస్తూ టెండర్లు దక్కించుకున్నాడనీ తెలిపారు.అదేవిధంగా ఈ సంవత్సరం 2024-25 సంవత్సరంకుగాను రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ నిర్వహించిన టెండర్లలలో పాల్గొని కరీంనగర్ జిల్లాకు టెండర్ వేసి టెండర్లు దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని. కూనచుల మహేందర్ మత్స్యశాఖ నిర్వహిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ టెండర్లలో పొందుపరిచిన సర్వే నంబర్లు గల భూమిలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎఫ్టిఎల్ పరిధిలో చేపల చెరువుల నిర్మాణం చేసిన కూనచ్చుల మహేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరము 2024- 25 సం నకు గాను టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించద్దన్నారు.

# గంజాయి మత్తులో మైనర్ల పై దాడి

### చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**అక్షరవిజేత, మధిర** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామం ఎస్సీ కాలనీకి చెందినాపల్లెపోగు సిద్దు అనే యువకుడు గత వారం రోజులు గా గంజాయి సేవించిన మత్తులో చుట్టుపక్కల ఉన్న పిల్లలపై దాడి చేస్తున్నాడు. ఈ దాడిలో భాగంగా చిన్నపిల్లలయినా రాయపట్నం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ , పార్శపు తిమోతి, మంద రోశయ్య మైనర్లపై దాడికి పాల్పడ్డాడు. గంజాయి సేవించి మత్తులో చిన్నపిల్లల పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది గా బాధితుల తరపున మధిర పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన డి. సైదులు, జె. చిట్టిబాబు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**అక్షరవిజేత కోదాడ.** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం కోదాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా కెమెరాను కనుగొన్న ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఫోటోగ్రాఫర్లు ఒకరికి ఒకరు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను కళాకారులుగా గుర్తించి ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, జెమిని నరేష్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు, కార్యవర్గ సభ్యులు అల్లాబక్ష, సైదా,యస్ యస్ శ్రీను, నరసింహారావు , వీరబాబు, నరేందర్ , ఉపేందర్ , శ్రవణ్, మణి, పాల్గొన్నారు

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా శారీరక్ ప్రముఖ మనోజ్ కుమార్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్ద శంకరంపేట్ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని మెదక్ జిల్లా ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ మనోజ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. రక్షాబంధన్ విశిష్టత గురించి వివరించారు.. సామాజిక సమరసత . కుటుంబ ప్రబోధన్ పర్యావరణం .. స్వదేశీ.. పౌరుల హక్కులు తదితర అంశాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. పాఠశాల అధ్యక్షులు జాదగారి గంగాధర్.. ప్రధాన ఆచార్యులు వీరప్ప. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు. రవి వర్మ . సతీష్ గౌడ్, మధు. శైలేష్. శ్రీకాంత్. అధిక సంఖ్యలో స్వయంసేవకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** అపరిష్కృతంగా ఉన్న సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజవానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. అర్జిదారుల నుండి స్వీకరించిన రెవిన్యూ సమస్యలపై నేరుగా తహసిల్దార్లతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. రుణ మాఫీ పై వచ్చిన దరఖాస్తులను వ్యవసాయ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ముందుగా రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు అదనపు కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు. ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# వాహనదారులు ఆదమరిస్తే అందులోకే

చంద్రాయన్ పల్లి నుండి బైరాపూర్ మధ్యలో

రిజర్వాయర్ కాలువ

రోడ్డు ప్రమాదం తెలిసి హెచ్చరిక బోర్డు

పెట్టని అధికారులు,కాంట్రాక్టర్

**అక్షరవిజేత,చారకొండ:**డి ఎల్ ఐ-82 రిజర్వాయర్ నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో భాగంగా,చారకొండ మండలం గోకారం రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా నల్గొండ జిల్లా శివన్న గూడెం రిజర్వాయర్ కు కాల్వ పనులు ప్రారంభించారు.
వాహనదారులు ఆదమరిస్తే అందులోకే
చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామం నుండి వెల్దండ మండలం బైరాపూర్ వెళ్లే దారిలో కాల్వ పనులు చేపట్టారు.కాలువ దాదాపు 40 ఫీట్ల లోతులో నుండి వెళుతుంది.రోడ్డుకి ఇరువైపులా గ్యాబ్ విడిచి కాల్వ పనులు చేపట్టారు.కాలువ వర్షాకాలం వస్తే నిండుకుండలా నిత్యం కళాకారులాడుతూ వాహనదారులను



భయం పుట్టిస్తుంది. కాలువ దగ్గర రోడ్డు మలుపు ఉన్నది,కానీ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు రోడ్డు దగ్గర పెట్టక అలాగే వదిలేసి కాంటాక్ట్ వెళ్లిపోయారు.రిజర్వాయర్ కాలువ పనులు అర్థం తంగా ఆపివేసి దాదాపు 2 సంవత్సరాలు కావస్తుంది.వాహనదారులు రిజర్వాయర్ కాలువ దగ్గర రోడ్డు దాటాలంటే ప్రాణం అరిచేతులు పెట్టుకొని రవాణా సాగిస్తున్నారు. గత సంవత్సరం అక్షర విజేత పేపర్లో "వాహనదారులు తస్మాత్ జాగ్రత్త"అని వేయడం జరిగింది.కానీ అధికారులు స్పందించలేదు.చంద్రాయన పల్లి నుండి బైరాపూర్ మీదుగా వెల్దండ హైదరాబాద్ చేరుటకు వాహనదారులు నిత్యం ఏదో ఒక పనిపై వెళ్తుంటారు,కనుక ప్రమాదాలు జరగకముందే అధికారులు,కావేరి కాంట్రాక్టర్లు రోడ్డు దగ్గర కాలువ మరమ్మతులు చేపట్టి ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టి వాహనదారులను కాపాడాలని చారకొండ, వెల్దండ మండలాల ప్రజలు,వాహనదారులు అధికారులకు తెలియపరిచారు.



## వీరభద్రేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు

**అక్షర విజేత గట్టు:**గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరై,ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం,దేవాలయ కమిటీ సభ్యులు బాసు హనుమంతు నాయుడు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బస్వరాజు గౌడ్,మాజీ సర్పంచ్ వీరేష్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్,అంగడి బస్వరాజు,ఎస్ రాము,రాజు నాయుడు,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు బొజ్జయ్య,తిమ్మప్ప,గట్టు సాయి కుమార్,రామన్ గౌడ్,జామన్న,తుమ్మలపల్లి మద్దిలేటి,నరసప్ప, డిఅర్.రాజు, గురుపద నాయుడు,మేకల తిమ్మప్ప,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు..

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన పద్మశాలి సంఘం నేతలు

**అక్షరవిజేత,రఘునాథపల్లి :**జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టడంతో సోమవారం సిఐ కార్యాలయంలో రఘునాథపల్లి మండల పద్మశాలి సంఘం ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం సిఐ మాట్లాడుతూ జనగామ రూరల్ పరిధిలోని రఘునాథపల్లి లింగాల గణపురం. చిల్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఏ సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తెలియజేయవచ్చని ఆయన కోరారు ప్రజలు ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షణకు పంచాయతీలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు స్నేహభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్.. జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పద్మశాలి సంఘం నేత రాపోలు రామ్మూర్తి నేత,కొమ్ముల మాజీ సర్పంచ్ వల్ల అశోక్ నేత,సోషల్ మీడియా జనగామ జిల్లా నాయకులు రాపోలు పృథ్వి నేత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐగా శ్రీనివాసరావు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ రూరల్ సీఐగా శ్రీనివాసరావు సోమవారం పదవీ బాధ్యతల స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ లో పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది నూతన సీఐకి పూలమాలలు అందజేసి స్వాగతం పలికారు. సీఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ సిబ్బంది ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపం రాఖి పండుగ

**అక్షర విజేత తల్లాడ:**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపం తోబుట్టువులకు నేను ఉన్నాను అనే ధైర్యం,అనురాగం, ఆప్యాయతకు ప్రతిరూపమే రాఖీ పండుగ. సోమవారం మండల వ్యాప్తంగా రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ వాతావరణంతో మండల పరిసరాలు ప్రధాన సెంటర్లు కిక్కిరిసిపోయాయి. చెల్లి,అక్కలకు నేనున్నాను అనే ధైర్యం చెప్పే ఆపదలలో నేనున్నాను అని కష్టసుఖాలలో తోడుండే అన్నయ్య తమ్ముళ్లకు ప్రతిరూపంగా రాఖీ పండుగ నిర్వహిస్తారు. అన్నయ్య తమ్ములను తండ్రి తర్వాత తండ్రిగా భావించి వారి యొక్క అనుబంధాన్ని ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటూ రాఖీ పండగ రోజు వాళ్ళ అన్నకు లేదా తమ్ముడుకు రాఖీ కట్టి వారి యొక్క ప్రేమను తెలియజేస్తారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ జనరేషన్ లో కూడా చాలా పండుగలు అంతరించిపోయాయి కానీ రాఖీ పండుగ ఒకటి మాత్రమే ఇంత ఘనంగా నిర్వహించడం విశేషం.



## రైతులను మోసం చేసిన దొంగ సీఎం రేవంత్

తక్షణమే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం

అందరికి రుణ మాఫీ చేయాలి.

**అక్షర విజేత అయిజ**బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్.ఐజ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోని రైతు వేదిక దగ్గర ప్లాకార్డ్ లతో రైతులతో కలిసి నిరసన.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ...చెప్పింది కొండంత.. చేసింది రవ్వంత..రైతు నోట్లో మట్టి కొట్టిన రౌడీ సీఎం డౌన్ డౌన్..చెప్పింది 31వేల కోట్లు... చేసింది 17,933 కోట్లు మాత్రమే.రైతులను నట్టేట ముంచిన దొంగ సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి.రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 2లక్షల రైతు రుణమాఫీ మరియు ఆరు గ్యారెంటీలో అమలు చేస్తాం అని చెప్పి ప్రజలను మోసం చేసారు.హరీష్ రావు ని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డి ది కాదు.. హరీష్ రావు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ తో పాటు ఆరు గ్యారంటీలో అమలు చేస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటా అని చాలా వివరంగా చెప్పారు... రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో 2లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పి సగం రైతులకే మాఫీ చేయడం చాలా దురదృష్టం...31వేల కోట్ల రుణమాఫీ చేస్తా అని చెప్పి 17వేల కోట్ల రుణమాఫీ చేసింది...మా పార్టీ తరుపున రైతు రుణమాఫీ కాని వారు కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేస్తే దాదాపు 90 వేల మంది రైతులు రుణమాఫీ కాలేదని చెప్పారు.. ఈ కార్యక్రమం లోరుణమాఫీ కానీ రైతులు పులికల్ నరసింహులు, ఉప్పల క్యాంపు దుబ్బన్న, ఎల్లయ్య, ఎక్లస్పూరం జితేందర్ రెడ్డి,వెంకటేష్ దేవబండ, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, ఉప్పల క్యాంపు సత్యన్న, బీఆర్ఎస్వి నాయకులు మత్తల్లి మరియు రైతులు నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...

**అక్షర విజేత గద్వాల** ధరూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ధరూర్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ తోటి ఫోటోగ్రాఫర్లతో కలిసి డాగురే లూయిస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతిక్షణాని ఒక మధుర జ్ఞాపకంగా చూపించేది,కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటో గ్రఫీ అని ఈ సందర్భంగా జిల్లా,మండల ఫోటో గ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల కోశాధికారి శ్యామ్,ప్రధాన కార్యదర్శి రమేష్,జిల్లా మీడియా ఇంచార్జీ గోవింద్,ఫోటో గ్రాఫర్లు రాజు,వెంకటేష్, జయరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





















Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com